వరంగల్ వార్త
వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు
బుధవారం 20, సెప్టెంబర్ , 2023 16 పేజీలు

## ఈ-పాస్ మిషన్ ద్వారా మాత్రమే ఎరువులు విక్రయించాలి



16లో.. జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

# బయోమెట్రిక్‌కు బ్రేక్!



వివరాలు 2 లో..



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వం, జిల్లాపరిషత్ తదితర పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న టీచర్ల అటెండెన్స్ కోసం ఏర్పాటు చేసిన ఆధార్ అటెండెన్స్ సిస్టంకు(ఏబీఏఎస్) బ్రేక్ వేసింది. ఇకపై టీచర్ల అటెండెన్స్ విధానం కోసం ఏబీఏఎస్ విధానాన్ని పాటించరాదంటూ ఉత్తర్వులను వెంటనే అమలు చేయాలని ఈనెల 16వ తేదీతో కూడిన ప్రొసీడింగ్స్‌ను డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్(డీఎస్ఈ) ఉన్నతాధికారులు మంగళవారం విడుదల చేశారు.

- ఉత్తర్వులు జారీచేసిన విద్యాశాఖ..
- వెంటనే అమలు చేయాలని ఆదేశాలు
- ఫేస్ రికగ్నైజింగ్ అటెండెన్స్‌కు సన్నాహాలు

## ఆశ్రమ పాఠశాలలు అధ్వానమేనా



2 లో..

- బురదమయంగా మారిన పాఠశాలల ఆవరణలు
- ఏజెన్సీ పాఠశాలల్లో మరమ్మత్తు పనులు మరిచిపోయినట్లే
- ఆఫీసులకే పరిమితం అయిన డీడీ, పట్టింపులేనినట్లుగా ఏటీడీవోలు
- వర్షాలు కురిస్తే ఇటు విద్యార్థులు అటు ఉపాధ్యాయులు అవస్థలు
- పీవో దృష్టికి వచ్చినా ఫలితం దక్కేనా ..?

**మేడారం, ప్రభాతవార్త :**
ఏజెన్సీలోని ఆశ్రమ స్కూల్‌లు అధ్వానమేనా అనే ఆరోపణలు వస్తున్నాయి. పాఠశాలల నిర్వహణపై పట్టింపేలేకుండా పోయిందంటున్నారు. పాఠశాలల గ్రౌండ్‌లు, మరుగుదొడ్ల మరమ్మత్తు పనులు చాలా యేండ్ల కాలంగా చేయించడం లేదు. అదేవిధంగా పాఠశాల సమయంలో ఉపాధ్యాయులు ఉండే ఆఫీసు ఎదుట బురదమయంగా మారుతుంది. వర్షాలు కురిస్తే నీళ్ళంతా నిలిచి బురదమయం కావడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు తరగతి గదులకు వెళ్ళాలంటే ఆ బురద నుండే పోవడం జరుగుతుంది.

## నేరాల నియంత్రణ కోసమే కార్డన్‌సెర్చ్

**మహబూబాబాద్, ప్రభాతవార్త:**
ప్రజల భద్రత, నేరాల నియంత్రణ కోసమే కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు మహబూబాబాద్ జిల్లా ఎస్పి చంద్రమోహన్ అన్నారు. మంగళవారం ఎస్పి ఆదేశాల మేరకు డిఎస్పి తీర్థాల సత్యనారాయణ ఆధ్వర్యంలో పట్టణంలోని ఇందిరానగర్ కాలనీ, చుట్టూప్రక్కల ప్రాంతాల ఇళ్లలో పోలీసులు కార్డన్‌సెర్చ్ నిర్వహించారు.



16లో..
జిల్లా ఎస్పి చంద్రమోహన్

## రాష్ట్రస్థాయి పోటీలకు కలవల విద్యార్థులు



16లో..

కేసముద్రం రూరల్,ప్రభాతవార్త
మహబూబాబాద్ జిల్లాస్థాయిలో ఎస్‌జిఎఫ్ఐ నిర్వహించిన రెజ్లింగ్ పోటీలలో జెడ్పిహెచ్ఎస్ కల్వల పాఠశాల నుండి వివిధ విభాగాలలో పది మంది విద్యార్థులు రాష్ట్రస్థాయికి

## పర్యావరణ పరిరక్షణకు సహకరించాలి

సంతోష్ వనంలో మొక్కలు నాటిన డైరెక్టర్ హాజరైన సింగరేణి జీఎం, తదితర అధికారులు



16లో..

# బయోమెట్రిక్‌కు బ్రేక్..!

-ఫేస్ రికగ్నైజ్ సాఫ్ట్వేర్..!

(మొదటి పేజీ తరువాయి..)

ఉత్తర్వుల్లో జనగామ జిల్లాతోపాటు మరో 14జిల్లాలకు ఇది వర్తిస్తుందని పేర్కొన్నారు. ఈవిషయాన్ని ఆయా జిల్లాల విద్యాశాఖ అధికారులు మండల విద్యాశాఖ అధికారులకు, హెచ్ఎంలకు తెలియపరుస్తూ ఆయా పాఠశాలలోని బయోమెట్రిక్ డివైస్‌లను వెంటనే హ్యాండ్ ఓవర్ చేసుకోవాలని ఉత్తర్వులలో పేర్కొన్నారు.

జిల్లాలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల అటెండెన్స్‌కోసం త్వరలో ప్రభుత్వం ఫేస్ రికగ్నైజ్ అనే కొత్త సాఫ్ట్వేర్ అమలు చేయడానికే ఏబీఏఎస్‌ను తీసివేసినట్లు తెలుస్తోంది. కాగా, పలుపాఠశాలలో ఇప్పటికే విద్యార్థుల ఖచ్చితమైన హాజరుకోసం ఫేస్ రికగ్నైజ్డ్ సాఫ్ట్వేర్ను ఉపయోగించి విద్యార్థుల డాటాను దాదాపు పూర్తిచేసినట్లు సమాచారం. ఇదే సాఫ్ట్వేర్‌తో ఉపాధ్యాయుల అటెండెన్స్‌ని కూడా ప్రభుత్వం సేకరించే పనిలో భాగంగా ఏబీఏఎస్ తొలగిస్తున్నట్లు తెలుస్తుంది. ఐతే కొత్త సాఫ్ట్వేర్ రాకముందే పాత పద్ధతికి స్వస్తిపలకడం పట్ల కొందరు ఉపాధ్యాయులు పెదవి విరవగా మరికొందరు ఇక బయోమెట్రిక్ భయం లేదన్న చర్చ జిల్లాలో జరిగింది.

# ఆశ్రమ పాఠశాలలు అధ్వానమేనా

(మొదటి పేజీ తరువాయి..)

కాలు జారి కింద పడిన దాఖాలాలు అనేకంగా ఉన్నాయి. పాఠశాలల గ్రౌండ్‌లో మట్టిపోసి మరమ్మత్తులు చేపట్టాలని, ఈ విషయాన్ని పలు దఫాలుగా ఐటిడిఏ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళారు. ఈ చెవితో విని ఆ చెవితో వదిలేస్తున్నారు. తాడ్వాయి మండల కేంద్రంలోని ఆశ్రమ హై స్కూల్ భవనం ముందట బురదగా మారుతుంది. హాస్టల్ భవనం సైతం బురద కావడంతో గడి మొలిచి దోమల బెడద పెరుగుతుంది. దానిలో నుండే విద్యార్థులు అవస్థలు పడుతూ తరగతి గదులకు, హాస్టల్ గదులకు వెళ్తున్నారు.

### పాఠశాల సమస్యలు పట్టించుకునే వారేరి..?

గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పట్టించుకునే వారు ఎవరిని విద్యార్థుల తల్లిదండ్రులు పలు గ్రామాల ప్రజాప్రతినిధులు ప్రశ్నిస్తున్నారు. ఐటిడిఏ విద్యావిభాగం ఉన్నతాధికారులు డీడీ ఆఫీస్‌కే పరిమితం అయ్యారని, పాఠశాల వైపు కన్నెత్తి చూడడం లేదంటున్నారు. పాఠశాలలను సందర్శించినప్పుడు ఏటిడివో దృష్టికి నిర్వాహకులు ఈ సమస్యలను తెలుపుతున్నారు. కానీ అవతలికి వెళ్లగానే వదిలి వేస్తున్నారు. చిన్నబోయినపల్లిలో బాలుర హై స్కూల్‌లో విద్యార్థులు సోలార్ లేక చల్లాటి నీళ్ళతోనే స్నానాలు చేస్తున్నారు. ఇదిలా ఉండగా రంగాపూర్ గ్రామంలో ఆశ్రమ హై స్కూల్ మూత పడేశారు. విద్యార్థుల కోసం తెచ్చిన సోలార్ దీపాలను గాలికి వదిలేశారు. వీటిని తీసుకుని వెళ్ళి చిన్నబోయినపల్లి హాస్టల్‌లో పెట్టవచ్చు కదా .. పాఠశాల గ్రౌండ్ కూడా గుంతలు పడ్డాయి. వర్షపు నీరంతా నిలుస్తూ బురదమయంగా మారుతుంది. హెడ్మాస్టర్, వార్డెన్ ఈ విషయాన్ని అధికారుల దృష్టికి పలు దఫాలుగా తీసుకుని వెళ్లారు. అయినప్పటికి పట్టింపేలేదు. ఐటిడిఏ పీవో దృష్టికి వస్తే ఫలితం ఏమైనా ఉంటుందా అని అంటున్నారు.

### గిరిజన బాలికల కళాశాలపై పట్టింపేది.

గిరిజన బాలికలు చదువుతున్నటువంటి కళాశాలలో నెలకొన్న సమస్యలు పట్టింపేలేనట్లుగా అధికారులు వ్యవహరిస్తున్నారని పలు గ్రామాల గిరిజనులు ఆరోపిస్తున్నారు. ఒకే భవనంలో తరతగతుల నిర్వహణ మరొక వైపున హాస్టల్ నిర్వహణ సాగుతుంది. బాలికలు పదేండ్ల కాలంగా ఇబ్బందులు పడుతూ చదువుతున్నారు. కళాశాల భవనం ఎదుట వర్షం నీరు నిలిచి బురదగా మారుతుంది. పీవో పట్టించుకుని ఇప్పటికైనా పట్టించుకుని సమస్యను పరిష్కరించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు.





# టీచర్ల ప్రమోషన్లు, బదిలీల ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలి



జిల్లా కలెక్టర్ విపి గౌతమ్



ఖమ్మం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త ః

టీచర్ల ప్రమోషన్లు, బదిలీల ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ మంగళవారం పేర్కొన్నారు. నూతన కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో టీచర్ల యూనియన్ల ప్రతినిధులతో ప్రమోషన్లు , బదిలీల ప్రక్రియపై కలెక్టర్ సమావేశం నిర్వహించి యూనియన్ల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.... జిల్లాలో టీచర్ల ప్రమోషన్లు, బదిలీల ప్రక్రియను ప్రభుత్వ ఉత్తర్వుల నెం. 5 ప్రకారం చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లాలో బదిలీల నిమిత్తం టీచర్ల నుండి 3766 దరఖాస్తులు వచ్చినట్లు 3679 దరఖాస్తుల జిల్లా విద్యాధికారి చే ఆమోదించగా 87తిరస్కరణకు అయినట్లు ఆయన అన్నారు. ప్రధానోపాధ్యాయుల బదిలీలు చేపట్టి ఆ స్ధానంలో స్కూల్ అసిస్టెంట్లకు పదోన్నతి, స్కూల్ అసిస్టెంట్‌లకు బదిలీలు కాగానే ఆ స్ధానంలో ఎస్జీటీలకు పదోన్నతి, ఆ తర్వాత ఎస్జీటీల బదిలీలు చేపట్టబడునని ఆయన తెలిపారు. బదిలీల్లో టీచర్ల గ్రీవెన్స్ లను వెంట వెంటనే పరిష్కరిస్తున్నట్లు ఆయన అన్నారు. ఇప్పటి వరకు 375గ్రీవెన్స రాగా, 372 గ్రీవెన్స్‌లకు సమాచారం ఇచ్చినట్లు ఆయన తెలిపారు. సెలవులు, జీరో నమోదులు ఉన్న స్కూల్స్ మినహా అన్ని ఖాళీలను ప్రదర్శిస్తున్నట్లు ఆయన అన్నారు. స్పూజ్ కేసులు విషయంలో ఆన్‌లైన్ సమస్యలు ఉంటే చర్యలు చేపడతామన్నారు. అన్ని జాబితాలు ప్రదర్శిస్తామని ఆయన తెలిపారు. మాన్యు 6 దరఖాస్తుల్లో ఉద్దేశ్య పూర్వకంగా తప్పుడు సమాచారం ఇస్తే వెంటనే సరిదిద్దుకోవాలని లేనియో కఠిన చర్యలు తప్పవని ఆయన తెలిపారు. ఈ సందర్బంగా యూనియన్ల ప్రతినిధులు రోస్టర్, మెరిట్ లేకపోవడంతో స్కూల్ అసిస్టెంట్‌లకు ప్రధానోపాధ్యాయుల ప్రమోషన్ విషయంలో తప్పులు జరుగుతున్నట్లు తెలిపారు. స్పోజ్ విషయంలో ఆప్షన్ ఇస్తే వారి స్పోజ్ దగ్గరకే వెళ్ళాలని అన్నారు. గతంలో పదోన్నతులు తిరస్కరించిన వారికి నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రీవెన్స్ అన్ని పరిష్కరించక ప్రక్రియ చేపట్టాలన్నారు. 317 జీవో క్రింద బదిలీ అయిన వారి విషయంలో ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. జీవో 42ప్రకారం దివ్యాం గుల ప్రమోషన్లలో రిజర్వేషన్ పాటించాలన్నారు. అన్నీన యూనియన్ల అభిప్రాయాలను విన్న కలెక్టర్, నిబంధనల మేరకు ప్రక్రియ పూర్తి పారదర్శకంగా చేపడతామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనానికి వచ్చే వారికి ఎటువంటి ఇబ్బందులు కలగవద్దు

-అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

-ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలి

-ఐటిడిఏ పీవోతో కలిసి నిమజ్జన ప్రాంతాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

భద్రాచలం ప్రభాతవార్త:

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి కొలువై ఉన్న ప్రదేశానికి రాష్ట్రం నుంచి కాక ఇతర రాష్ట్రాల నుంచి గణేష్ నిమజ్జనం చేయడానికి భక్తులు వస్తుంటారని వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవలసిన బాధ్యత మనపైన ఉందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా అన్నారు. మంగళవారం గణేష్ నిమజ్జనం చేసే ప్రదేశాలను ఆమె ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్‌తో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎంతో సుదూర ప్రాంతాల నుంచి గణేష్ నిమజ్జనం చేయడానికి భక్తులు వస్తూ ఉంటారని వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవలసిన బాధ్యత మనపైన ఉందని, అలాగే పండుగ అయిన మూడో రోజు నుంచి వినాయక ప్రతిమలు గోదావరిలో నిమజ్జనం చేయడానికి భక్తులు వస్తారని, వారి కోసం ప్రత్యేకమైన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. చివరి రోజు చాలామంది భక్తులు వస్తున్నందున నిమజ్జనం చేసే చోట భారీ కేట్లు నిర్మించాలని, అలాగే క్రేన్లు, గజ ఈత గాళ్లను సిద్ధం చేసుకోవాలని, గోదావరి బ్రిడ్జిపై నుంచి వచ్చే వాహనాలు అలాగే చర్ల, కూనవరం నుంచి వచ్చే వాహనాల కొరకు ట్రాఫిక్ పోలీసు నియంత్రణ పాటించి ఎవరు ఇబ్బందులు పడకుండా క్రమ పద్ధతిలో వాహనాలను పంపంచారని, భక్తులు ఎవరు గోదావరిలో దిగకుండా చూసుకోవాలని అన్నారు. ముఖ్యంగా ప్రతిచోట లైటింగ్ శానిటేషన్ పరంగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, అలాగే పబ్లిక్ అడ్రస్ సిస్టం ప్రకారము భక్తులందరికీ తెలియజేసే విధంగా సూచనలు ఇస్తూ ఉండాలని, ఐటీసీ సింగరేణి వారు ఏర్పాటు చేసిన క్రేన్లను సిద్ధంగా ఉంచుకొని వచ్చిన వినాయక ప్రతిమలను భక్తులు రాకుండా వారే స్వయంగా గోదావరి నిమర్జనం చేసే విధంగా చూసుకోవాలని, ప్రతి రెండు గంటలకు ఒకసారి శానిటేషన్ సిబ్బంది చెత్త ఏర్పడకుండా శుభ్రం చేస్తూ ఉండాలని, అక్కడక్కడ డస్ట్ బీన్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. భక్తులకు స్వచ్ఛమైన మంచినీరు అందించాలని, అవసరమైతే స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు చేసిన శిబిరాలలో వారికి మంచినీళ్లతో పాటు అల్పాహారము అందే విధంగా సంబంధిత ఆర్డీఓ చూసుకోవాలని, ఏమాత్రం నిర్లక్ష్యం జరిగిన సంబంధిత అధికారులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె అన్నారు. పోలీస్ శాఖ సిబ్బంది, ట్రాఫిక్ పోలీసు, ఫైర్ శాఖ సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండి భద్రాచలం గోదావరిలో వినాయక ప్రతిమలను నిమజ్జనం చేయడానికి వచ్చే భక్తులకు సహాయ సహకారాలు అందించి, వారు నిమజ్జనం చేసిన తర్వాత శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకొని వారి గమ్య సురక్షితంగా వెళ్లే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం స్పెషల్ ఆఫీసర్ నాగలక్ష్మి, ఆర్డిఓ మంగీలాల్, పరితోజ్ పంకజ్, వివిధ శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ(మావోయిస్టు) పార్టీ స్థాపన దినాన్ని విప్లవోత్సహంతో జరుపుకోండి

-సీపీఐ మావోయిస్టు మణుగూరు -పాల్వంచ ఏరియా కమిటీ కార్యదర్శి మంగ్తు

చర్ల, ప్రభాతవార్త :

2023 సెప్టెంబర్ 21 నుండి 27 వరకు పార్టీ స్థాపన దనాన్ని విప్లవోత్స హంతో విప్లవ సంకల్పంతో జరు పుకోవాలని, విప్ల వోద్యమాన్ని నిర్మూ లించ తలపెట్టిన విప్లవ ప్రతిఘాతుక సూరజ్ కుండ్ వ్యూహాత్మక పథకాన్ని ఓడించి సీపీఐ (మావోయిస్టు) బలోపేతం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) మణుగూరు – పాల్వంచ ఏరియా కమిటీ కార్యదర్శి మంగ్తూ సోమవారం పత్రికలకు విడుదల చేసిన లేఖలో పేర్కొన్నారు. అమరులు అందించిన స్ఫూర్తితో తెలంగాణలో మావోయిస్టు పార్టీని బలోపేతం, దండకారణ్యం, బీహార్, ఝార్ఖండ్, తూర్పు బీహార్, ఈశాన్య జార్ఖండ్‌లను విముక్తి ప్రాంతాలుగా అభివృద్ధి చేసే లక్ష్యంతో ముందుకు సాగుద్దామని, ప్రజా పునాదిని పార్టీ పీఎల్‌జీఏ విప్లవ ప్రజా పునాదిని బలోపేతం చేద్దామని, వర్గ పోరాటాన్ని గెరిల్లా యుద్ధాన్ని తీవ్రతరం చేసేందుకు విస్తృతం చేయాలని, దీర్ఘకాలిక ప్రజా యుద్ధాన్ని తీవ్రతరం చేసేందుకు ఏరియా ఉద్యమాలను పెంపొదిద్దామని, ప్రతిఘాతుక వ్యూహాత్మక సురజ్‌కుడ్ పథకాన్ని తిప్పికొడుద్దాం, బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిజాన్ని ఓడిద్దామని పిలుపునిచ్చారు. ఫాసిజం నుండి ప్రజలను కాపాడుకుందామని, బూటకపు న్యూ ఇండియా కాదు నూతన ప్రజాస్వామిక ఇండియా కావాలి, సామ్రాజ్య వాద వ్యతిరేక దళారీ నిరంకుశ పెట్టుబడి దారి వ్యతిరేక భూస్వామ్య వ్యతిరేక వర్గ పోరాటాన్ని తీవ్రతం విస్తృతం చేద్దామని పిలుపునిచ్చారు.

# అగ్నికి ఆహుతైన కిరాణం దుకాణం



**మరిపెడ, సెప్టెంబర్19, ప్రభాతవార్త**
మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తులచే మంగళవారం పట్ట పగలు కిరాణం దుకాణం అగ్నికి దగ్ధమైంది. బాధితులు మూడుసు లక్ష్మిరాములు తెలిపిన కథనం ప్రకారం.. తన కూతురు పంచాయతీ విషయంలో గత కొన్ని రోజులుగా కిరాణం డబ్బా తీయకుండా ఊరికి వెళ్లినట్లు తెలిపారు. సోమవారం దుకాణం షాపు వెనకాల ఉన్న గుడిసె శుభ్రం చేసుకుంటున్నట్లు పెర్కొన్నారు. మంగళవారం ఉదయం కిరాణం షాప్ తీద్దామని అనుకుంటుండగా గుర్తు తెలియని వ్యక్తులు గుడిసెకు నిప్పు పెట్టడంతో డబ్బాలోకి మంటలు వెళ్లి మొత్తం ఖాళీ బుడిదైనట్లు బాధతో తెలిపారు. అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకొని ఎగిసిపడుతున్న మంటలను ఆర్పివేశారు. ఈ ప్రమాదంలో ఫ్రిడ్జి పూర్తిగా దగ్ధమైనట్లు తెలిపారు. అంతేగాక కిరాణం సమగ్ర, పది కుర్చీలు, రెండు బల్లాలు, పూర్తిగా దగ్ధమైనట్లు ప్రమాధంలో సుమారు లక్ష రూపాయల ఆస్తినష్టం వాటిలినట్లు ముడుసు లక్ష్మివెంకన్న తెలిపారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరారు.

# మహిళా రిజర్వేషన్ బిల్లులో ఎస్సీ,ఎస్టీ,బీసీ రిజర్వేషన్ కల్పించాలి



**నర్సంపేట, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త**
మహిళా రిజర్వేషన్ బిల్లులో ఎస్సీ,ఎస్టీ,బీసీ రిజర్వేషన్ కల్పించాలని బహుజన లెఫ్ట్ ఫ్రంట్ నియోజకవర్గ కన్వీనర్ వంగల రాగసుధ అన్నారు. సెప్టెంబర్ 18వ తేదీన కేంద్ర ప్రభుత్వం కేంద్ర క్యాబినేట్ హడావుడిగా ఆమోదించిన మహిళా రిజర్వేషన్ బిల్లులో జనాభా నిష్పత్తి ప్రకారం 50 శాతం రిజర్వేషన్ ఇవ్వాల్సిన అవసరం ఉండగా 33 శాతం రిజర్వేషన్ను ఆమోదించిన తీరు సమాంజసంగా లేదని ఈ 33 శాతం మహిళా రిజర్వేషన్లో ఎస్టీ, ఎస్సీ,బీసీ జనాభా నిష్పత్తిని కూడా చేర్చాలని బహుజన లెఫ్ట్ ఫ్రంట్(బిఎల్ఎఫ్) డివిజన్ కమిటీ డిమాండ్ చేస్తున్నది. సమాజంలో సగం భాగం అయిన మహిళలకు 50 శాతం రిజర్వేషన్ స్థానిక సంస్థలలో ఇచ్చిన విధంగా చట్ట సభల్లో ఇవ్వక పోవడం ఓట్ల కోసం చేస్తున్న హడావిడిగా ఉంది తప్ప ఇది మహిళ లకు ఇచ్చే రాజ్యాంగ హక్కులో భాగంగా లేదని అన్నారు. ఇచ్చిన 33 శాతం రిజర్వేషన్లో కూడా ఎస్సీ, ఎస్టీ, బీసీ కోటా రిజర్వేషన్ లేక పోతే మహిళలకు ఇచ్చిన ఈ రిజర్వేషన్కు న్యాయం జరగదు అని, తక్షణమే మహిళా రిజర్వేషన్ బిల్లులో సామాజిక బహుజన లెఫ్ట్ ఫ్రంట్ డిమాండ్ చేస్తున్నదని అన్నారు.

# మోకుదెబ్బ యువజన సంఘం డివిజన్ కార్యదర్శిగా శోభన్ గౌడ్



**నర్సంపేట, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త**
గౌడ జన హక్కుల పోరాల సమితి మోకుదెబ్బ యువజన సంఘం నర్సంపేట డివిజన్ కార్యదర్శిగా దుగ్గొండి మండలం వెంకటాపురం గ్రామానికి గోపగాని శోభన్ గౌడ్ ఎంపిక చేసినట్లు మోకుదెబ్బ డివిజన్ అధ్యక్షులు కందుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. సోమవారం దుగ్గొండి మండలంలో మోకుదెబ్బ మండల అధ్యక్షుడు తడుక కొమురయ్య గౌడ్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల రమేష్ గౌడ్, జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకటేశ్వర్లు గౌడ్, డివిజన్ అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ ఒక్క గౌడ కులస్తులు ఐక్యతతో హక్కులు సాధించుకోవచ్చని తెలిపారు. నూతనంగా ఎన్నికైన శోభన్ గౌడ్ గౌడ సంఘాల అభివృద్ధి కోసం యువజన సంఘాలను పెంపొందించాలని సూచించారు. అనంతరం శోభన్ గౌడ్కు రాష్ట్ర ప్రదాన కార్యదర్శి అనంతుల రమేష్ గౌడ్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గంప రాజేశ్వర్ గౌడ్, శీలం వీరన్న గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బూర హేమచంద్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు జూలూరి హరిప్రసాద్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు గండి యాదగిరి గౌడ్, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కళ్లేపు వెంకటనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చెన్నారావుపేట హైస్కూల్ హెచ్ఎంగా పాపమ్మ



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త**
చెన్నారావుపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎంగా మానుపాటి పాపమ్మ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈమె గతంలో పాపయ్యపేట ఉన్నత పాఠశాల హెచ్ఎంగా పనిచేశారు. కాగా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు చేపట్టింది. ఇందులో భాగంగా పీజీహెచ్ఎం పాపమ్మ చెన్నారావుపేటకు బదిలీ అయింది. ఈ మేరకు పాపమ్మ హెచ్ఎంగా అలాగే కాంప్లెక్స్ విధుల్లో చేరి బాధ్యతలు చేట్టారు. విధుల్లో చేరిన హెచ్ఎంను ఉపాధ్యాయులు స్వాగతించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రజినీ, రవి, కిషోర్, శ్రీనివాస్ రెడ్డి, మల్లయ్య, ఇంద్రసేన నెడ్డి, సూరయ్య, నర్సింహా రెడ్డి, వీరభద్రయ్య, అనిల్ కుమార్, నిర్మలా దేవి, విజయలక్ష్మి, స్వర్ణలత, క్రాంతి, మరియు సీఆర్పీ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఆర్ఐ శానబోయిన రాజ్కుమార్ సౌండ్ బాక్స్లు అందజేత

**దుగ్గొండి, సెప్టెంబర్ 19, ప్రబాతవార్త**
మండలంలోని తిమ్మంపేట గ్రామంలో స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం వినాయకుని విగ్రహ ప్రతిష్టాపన చేశారు. ఈ సందర్భంగా వినాయకున్ని దర్శించుకొని పూజలు చేశారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కన్వీనర్ ఎన్ఆర్ఐ శానబోయిన రాజ్రుమార్ యూత్కు జెబిఎల్ సౌండ బాక్స్లు అంపిల్ వైరును అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోడెం విద్యాసాగర్, ఉపసర్పంచ్ కత్తియా కాంభ్రం, మాజీ ఉపసర్పంచ్ గిన్నె భాస్కర్, యూత్ నాయకులు తోట కూరి నాగరాజు, తెప్ప శంకర్, దండు రాజు, బురగాని వేణు, సౌడారపు రవికుమార్, సురేష్, రొట్టె రాజేందర్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్లో పలువురి చేరిక



చెన్నారావుపేట, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త
మండలంలోని కొనపురం గ్రామంలో పలువురు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్లో చేరారు. ఈ మేరకు ఎంపిటిసి గుండాల మహేందర్ ఆధ్వర్యంలో చేరగా వారికి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చెన్నారావుపేట మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేశానని, కోనాపురం గ్రామానికి గత పాలకుల కంటే అధికంగా నిధులు మంజూరు చేయించానని, పార్టీలకతీతంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత కేసీఆర్ దేనని అన్నారు. పార్టీలో చేరిన వారిలో జంపాల శ్రీనివాస్, నాంపల్లి అనిల్, కళ్లెపు రేణుక, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి కో ఆప్షన్ సభ్యులు ఉండి రఫీ, ఎంపిటిసిలు గుండాల మహేందర్, దారావతు శ్రీనివాస్, రైతు బంధు సమితి గ్రామ కన్వీనర్ బాణపురం రాజేందర్, అమీనాబాద్ పిఎసిఎస్ డైరెక్టర్ అనుముల రవి, నాయకులు పున్నం నర్సయ్య, రమేష్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## ఎఆర్ ఎస్ఐ ఆత్మహత్య

### బావురు గొండలో విషాదం



**గంగారం, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త**
ఖమ్మం జిల్లా సత్తుపల్లి బెటాలియన్లో ఎఆర్ ఎస్ఐ గా పని చేస్తున్న గంగారం మండలం బావురు గొండ గ్రామానికి చెందిన పడిగ శోభన్బాబు (38) మంగళవారం గ్రామంలో తమ చేను వద్ద చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గంగారం ఎస్ఐ దిలీప్ తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. సెలవుపై వచ్చి ఇంటి వద్ద ఉన్న శోభన్బాబు మంగళవారం ఉదయం చేను వద్దకు వెళ్లొస్తానని చెప్పి వెళ్లి ఎంతకూ తిరిగి రాకపోవడంతో అనుమానం వచ్చి కుటుంబ సభ్యులతో పాటు ఇరుగుపొరుగు వారు చేను వద్దకు వెళ్లి చూసారు. అక్కడ ఒక చెట్టుకు ఉరి వేసుకొని శోభన్బాబు మృతి చెంది ఉండడాన్ని గమనించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. కాగా మృతుడి భార్య రజిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు. తీవ్రమైన మెడ నొపి ్తతో భాధ పడుతున్న శోభన్బాబు ఆసుపత్రిలో చూపించుకోవాలని సెలవుపై ఇంటికొచ్చి మంగళవారం ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడని రజిత తన ఫిర్యాదు పేర్కొనట్లు ఎస్ఐ దిలీప్ తెలిపారు.

## నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో బియ్యం సేకరణ



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త**
నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో మట్టి బియ్యం సేకరణ కార్యక్రమం చేపట్టారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం మేరి మట్టి మేరా దేశ్ కార్యక్రమం చేపట్టింది. దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఢిల్లీలోని జాతీయ యుద్ధ స్మారక చిహ్నాం సమీపంలో అమృత వాటికను ఏర్పాటు చేస్తామని, దేశం నలుమూలల నుండి మట్టి మరియు మొక్కలను 7500 కలశాలలో దేశ రాజధానికి తీసుకుకానున్నారు. ఇందులో భాగంగా నెహ్రూ యువ కేంద్ర వాలంటీర్ వినోద్ నాయక్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ప్రతి ఇంటింటికి తిరిగి మట్టి బియ్యం స్వీకరించి ఢిల్లీకి పంపిస్తామన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త**
ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని ఎంఆర్పిఎస్ టీఎస్ వరగంల్ జిల్లా అధ్యక్షులు దళిత రత్న నమిండ్ల చిన్నస్వామి దళిత రత్న వడ్డూరి కుమారస్వామిలు అన్నారు. ఎంఆర్పిఎస్ టీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆకులపెల్లి ఉప్పలయ్య మాదిగ అధ్యక్షతన చెన్నారావుపేట స్థానిక అంబేద్కర్ గద్దె ఆవరణలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కేసీఆర్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో తీర్మాణం చేయించి పార్లమెంటుకు పంపిస్తే బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం మేము అధికారంలోకి వస్తే 100 రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణ చేస్తామని చెప్పి మాట తప్పారన్నారు. ఇప్పటికైనా ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రసుత్తం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరన బిల్లును ప్రవేశపెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ టీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బర్ల స్వామి, ఎమ్మార్పిఎస్ టీఎస్ చెన్నారావుపేట మండల మహిళా అధ్యక్షురాలు మాదాసి లత, ఉపాధ్యక్షురాలు పైస రజిత, తాళ్ల యాదయ్య, ఎమ్మార్పిఎస్ టీఎస్ నెక్కొండ మండల అధ్యక్షుడు తడుగుల జనార్థన్ తదితరులు పాల్గొన్నారు.



# శోభయమానంగా వినాయక చవితి వేడుకలు

**గ్రామాల్లో కొలువుదీరిన గణనాథులు**

**ఆధ్యాత్మికతను సంతరించుకున్న పల్లెలు**

కాటారం, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త

శోభయమానంగా వినాయక చవితి వేడుకలను భక్తులు ఘనంగా నిర్వహించుకున్నారు. కొంత మంది గణనాథులను తమ ఇంటిలో ప్రతిష్ఠించుకొని పూజలు నిర్వహించారు. గణపతులకు నైవేద్యం, పండ్లు, ఫలాలు, తీపి పాయసాలు అందించారు. అన్ని గ్రామాల్లో గణనాథులు కొలువు దీరారు. దీంతో పల్లెలన్ని ఆధ్యాత్మిక వాతావరణంలో మునిగిపోయాయి. కొంతమంది సేవకులు మట్టి గణపతులకు ప్రధాన కూడళ్లల్లో ఉంచి ఉచితంగా వాటిని భక్తులకు అందజేశారు. వారి సేవలను పలువురు అభినందించారు. రెండు, మూడు రోజుల నుండి గణనాధులను కొలువు దీరించేందుకు మండపాలకు సుందరీకరంగా తీర్చిదిద్దేందుకు ముస్తాబు చేసుకున్నారు. సోమవారం ఉదయం నుండే మండపాల వద్ద నవరాత్రుల కమిటీ నిర్వాహకులు మామిడి ఆకులు, తోరణాలు, రంగు కాగితాలు ఇతరత్రా వస్తువులతో ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపారు. గణనాధులను గ్రామాల్లో ఊరేగింపుగా తీసుకొని మండపాల వద్దకు మంగళవాయిద్యాల మధ్య తీసుకొని వచ్చి గణనాధులను సుందరీకరణగా అలంకరించి పురోహితులచే పలు ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం భక్తులు తీర్థ ప్రసాదాలను స్వీకరించి, గణనాధుల వద్ద భజన సంకీర్తన కార్యక్రమాలు నిర్వహించారు. కాగా పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా, ప్రశాంత వాతావరణంలో గణపతి నవరాత్రులు జరుపుకునేలా చర్యలు చేపడుతున్నారు.






## పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాల పంపిణీ

కాటారం, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త



పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి విగ్రహాలను భక్తులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు కాటారం గ్రామంలోని ఆదర్శ కాలనీకి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త సంతోషం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. వినాయక చవితి పర్వ దినాన్ని పురస్కరించుకొని సోమవారం 500మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..గత 10సంవత్సరాల నుండి పర్యావరణ పరిరక్షణకు తనవంతు కృషిలో భాగంగా మట్టి విగ్రహాలను మండల ప్రజలకు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, ప్లాస్టిక్ రెడిమేడ్ వినాయకులతో కాలుష్యం దెబ్బతిని పర్యావరణానికి హాని కలిగి ప్రాణకోటికి ప్రమాదం ఏర్పడుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య, ఆదర్శనగర్ అధ్యక్షులు ఆత్మకుమార్ కుమార్, నాయకులు దాసరి గట్టయ్య, బొమ్మ మల్లారెడ్డి, బాపురెడ్డి, నవీన్, నందు, కాటారం హనుమాన్ ఆలయ పురోహితులు నిఖిల్, జియ్యరి సమ్మయ్య, తదితరులు విగ్రహాల పంపిణీలో పాల్గొన్నారు.

# సామాజిక వైద్యశాలలో ఉచితంగా ప్లేట్‌లెట్ రక్త పరీక్షలు

మహదేవపూర్(కాటారం), సెప్టెంబర్ 18, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలకేంద్రంలోని ప్రభుత్వ సామాజిక వైద్యశాలలో ఆసుపత్రి ఛైర్మన్, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రజలందరికీ అందుబాటులో ఉచితంగా ప్లేట్‌లెట్ రక్త పరీక్షలు ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం జ్వరాలు విజృంభిస్తున్న నేపథ్యంలో ఉచితంగా అన్ని రకాల రక్త పరీక్షలు మహదేవపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించాలని తెలిపారు. ఈనెల 11న మహదేవపూర్ ఆసుపత్రి సందర్శనలో ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆదేశాలు జారీ చేశారు. వినాయకచవితి నుంచి ప్రజలకు ఉచితంగా ప్లేట్‌లెట్, వైరల్, మలేరియా, సీబీపి తదితర రక్త పరీక్షలు అన్ని అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. కావున సంబంధిత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## సిఎంఆర్ఎఫ్ ద్వారా ఎల్ఓసీ అందజేత

కాటారం(మహదేవపూర్), సెప్టెంబర్ 19, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం గ్రామానికి చెందిన కటుకు శ్రీకాంత్‌కు రూ.1లక్ష 50వేల ఎల్ఓసి మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మంజూరు చేయించి అందజేశారు. శ్రీకాంత్‌కి కీలు సమస్యకి సంబంధించి అనారోగ్యంతో చికిత్స పొందుతున్నట్లు, సహాయం కోసం ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు తెలుపగా వెంటనే సిఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం రూ.1లక్ష50వేల ఎల్ఓసిని మంజూరు చేయించి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆస్పత్రి సహాయకులు వారికి హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేసినట్లు తెలిపారు.

## కేజీబీవిలో స్వచ్ఛతాహీ కార్యక్రమం



మహాముత్తారం, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

మహాముత్తారం మండలకేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో స్వచ్ఛతాహీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వ హించారు. ఈసందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు స్వచ్ఛ గ్రామా లుగా తీర్చిదిద్దడంలో తమవంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేపించారు. ఈకార్యక్రమంలో కేజీబీవి స్పెషల్ ఆఫీసర్, పుణ్యవతి, మండల పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## వాగ్దానాలను నెరవేర్చడంలో పాలకులు విఫలం

దుగ్గొండి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త



ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో పాలకులు పూర్తిగా విఫలమైయ్యారని ఎంసిపిఐయు వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. మండలంలోని గిర్నిబావి జిఆర్‌బి కన్వేన్షన్ హాల్లో ఎంసిపిఐయు మంగళవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 2018 సాధారణ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ప్రజాధనాన్ని ప్రకృతి సంపదను దుర్వినియోగం చేస్తున్నారన్నారు. గ్రామగ్రామాన ఎంసిపిఐయు పార్టీని బలోపేతం చేసే విధంగా నిరంతరం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో బత్తిని కుమారస్వామి, నాగేల్లి కొమురయ్య, కుసుంబాబురావు, మహమ్మద్ రాజా సాహెబ్, సింగతి మల్లికార్జున్, బుడిమె సురేందర్, పేరబోయిన చేరాలు, ఐలోని, గాంధీ, బుడిమే కుమారస్వామి, సుధాకర్, గీసపాక కోమురయ్య, కోటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## దుగ్గొండి హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడిగా ఎలగొండ రామస్వామి

దుగ్గొండి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

దుగ్గొండి హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడిగా ఎలగొండ రామస్వామి పదవి బాధ్యతలు మంగళవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడిగా ప్రవీన్ కుమార్ విధులు చేపట్టారు. రామస్వామి నల్లబెల్లి హైస్కూల్‌లో విధులు చేపట్టారు. బదిలీపై దుగ్గొండి హైస్కూల్‌కు వచ్చారన్నారు. పాఠశాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామన్నారు. విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా పాటుపడుతామన్నారు. విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంపొందించే విధంగా కృషి చేస్తామన్నారు.

## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**-కొయ్యూర్ ఎస్ఐ వడ్లకొండ నరేష్**



మల్హర్‌రావు, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త

యువత గుడుంబా, గంజాయి తదితర మత్తు పదార్థాలకు లోను కాకాఉండా దూరంగా ఉండాలని కొయ్యూరు ఎస్ఐ వడ్లకొండ నరేష్ అన్నారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్‌రావు మండలంలోని పీవీనగర్‌లోని ఆదివాసీ గిరిజన ప్రజలతో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహించి మాట్లాడారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండి సన్మార్గంలో నడవాలన్నారు. చదువుతోనే సమాజం అభివృద్ధి ముడిపడి ఉందన్నారు. యువత కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. అసాంఘీక శక్తులకు ఆకర్షితులై జీవితం నాశనం చేసు కోవద్దని, గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు తదితర అంశాలపై ప్రజలతో మాట్లాడారు. ఈకార్యక్రమంలో వారివెంట డిస్ట్రిక్ స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

## కాళేశ్వర ఆలయంలో వినాయక నవరాత్రులు

మహదేవపూర్(కాటారం), సెప్టెంబర్ 18, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గల శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి దేవాలయంలో వినాయక నవరాత్రుల సందర్భంగా ప్రధాన ఆలయ మండపంలో సోమవారం ఉదయం 11గంటలకు విగ్నేశ్వరుణ్ణి స్థాపన చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ ఇఒ ఎస్.మహేష్, సర్పంచ్ వెన్నపురెడ్డి వసంత, ఎంపిటీసీ రేవెళ్లి మమత, ఆలయ ధర్మకర్తలు అడప సమ్మయ్య, కామిడి రాంరెడ్డి, బండి రాజయ్య, సూపరింటెంట్ బుర్రి శ్రీనివాస్, అర్చకులు, సిబ్బంది, భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దుటలో భాగస్వాములు కావాలి

**-ములుగుపల్లి సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్ -ములుగుపల్లిలో స్వచ్ఛతాహీ సేవా పక్షోత్సవాలు**

మహాముత్తారం, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దుటలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ములుగుపల్లి సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్ అన్నారు. ఈసందర్భంగా ములుగుపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు మానవహారంగా ఏర్పడి స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంపై ప్రతిజ్ఞ చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్, ఉపసర్పంచ్ దయ్యాల మీనీ, వార్డు సభ్యులు పెద్దల సువర్ణ, ఆకుదారి రాజయ్య, గర్రెపల్లి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ, కో-ఆప్షన్ పెండ్యాల సాంబయ్య, విఓఎ పుష్పలత, ఏఎన్ఎం శారద ఆర్ఎంపి వైకుంఠం, గ్రామ ప్రజలు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ హామీలు నీటి మూటలే

**-ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి**

**రాయపర్తి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త**

తుక్కుగూడలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ నీటి మూటలే అని ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ఈ పథకాలు అమలుపరుస్తున్నారా? అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ పార్టీ పథకాలను కాపీకొట్టే ప్రయత్నంలో కాంగ్రెస్ పార్టీ ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీకి గ్యారెంటీ లేదు, వారెంటీ లేదు అని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ అభివృద్ధి కమిటీ చైర్మన్ బిల్లా సుధీర్ రెడ్డి, మండల రైతుబంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస



మధు, రాయపర్తి ఎంపీటీసీ ఐత రామ్ చందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండీ ఉస్మాన్, సర్పంచ్ లేతకుల సుమతి యాదవరెడ్డి, కుక్కల భాస్కర్, చిన్నల రాజబాబు, పార్టీ ముఖ్య నాయకులు మచ్చ సత్యం, ముద్రబోయిన సుధాకర్, పరుపాటి రవీందర్ రెడ్డి, పోగులకొండ వేణు, చందు రామ్, చందు సతీష్, గుడెల్లి వెంకన్న, పోలేపాక భిక్షపతి, ఐత రవి పాల్గొన్నారు.




## అక్రమ రేషన్ బియ్యం పట్టివేత



ఏటూర్‌నాగారం, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని సీఎస్ఐ స్కూల్ సమీపంలో ఆటోలో తరలిస్తున్న సుమారు 15 క్వింటాల అక్రమ రేషన్ బియ్యాన్ని డిప్యూటీ తహ సీల్దార్ నితీష్, ఆర్ఐ శ్రీనివాస్‌లు మంగళవారం సాయంత్రం పట్టు కున్నారు. డీటీ నితీష్ తెలిపిన వివరాల ప్రకారం ... మండలంలోని చిన్న బోయినపల్లికి చెందిన దర్శన్ అనే వ్యక్తి ఏపి. 15 ఎక్స్ 6048 నెంబర్ గల ఆటోలో ఏటూర్‌నాగారం మండల కేంద్రం నుండి కమలా పూర్‌కు రేషన్ బియాన్ని అక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలి పారు. నిత్యవసర సరుకుల చట్టం 1955 ఈసీ యాక్టు ప్రకారం కేసు నమోదు చేసినట్లు డిటీ తెలిపారు.

## రామన్నగూడెంలో హెల్త్ క్యాంప్ నిర్వహించిన డాక్టర్ సుచరిత



ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రొయ్యూరు పరిధిలో గల హెల్త్ వెల్నెస్ సెంటర్ గోగుపల్లిలోని, రామన్నగూడెం గ్రామలో డాక్టర్ సుచరిత మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. విష జ్వరాలు పరిసరాల పరిశుభ్రత, దోమతెరలు వాడుట, ఆరోగ్య సూచనలు ఇవ్వడం జరిగింది. జ్వరం రెండు రోజుల కంటే ఎక్కువ ఉన్నవారికీ రక్త పరీక్షలు చేసి, 67 మందికి మందులు పంపిణీ చేయడం జరిగింది. జ్వరం వచ్చిన 22 మందికి రక్త పరీక్షలు చేయగా అందరికీ నెగిటివ్ వచ్చింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దొడ్డ కృష్ణ, హెల్త్ అసిస్టెంట్ జైల్ బాబు, ఏఎన్ఎం ధనలక్ష్మి, ఆశాలు పాల్గొన్నారు.

## అపరిచిత వ్యక్తులకు ఆశ్రయం కల్పించవద్దు

పస్ర ప్రభాతవార్త:



అపరిచిత వ్యక్తులకు ఆశ్రయం ఇవ్వద్దని పసర సీఐ శంకర్, ఎస్ఐ షేక్ మస్తాన్ అన్నారు. ఆదివారం పసర సీఐ శంకర్, ఎస్ఐ మస్తాన్‌లు సిఆర్‌పిఎఫ్ సిబ్బంది, సివిల్ సిబ్బందిలతో కలిసి పస్ర పరిధిలోని బుడిదగడ్డ గుత్తికోయ గుంపును సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా సీఐ శంకర్ మాట్లాడుతూ.. అపరిచిత వ్యక్తులకు ఆశ్రయం కల్పించకూడదని, ఎవరైనా కొత్త వ్యక్తులు గుంపుకు వస్తే తమకు సమాచారం అందించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐ శంకర్, ఎస్ఐ మస్తాన్ వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గుత్తికోయలు, గడ్డ గుంపులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మద్యం తాగి పాఠశాలకు వస్తున్న ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి

మంగపేట రూరల్ ప్రభాతవార్త:




మండలంలో కొంతమంది ఉపాధ్యాయులు మద్యం తాగి వస్తున్నారని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు జాడి యుగేందర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.ఎల్.రవి మాట్లాడుతూ.. మండలంఓల కొంతమంది ఉపాధ్యాయులు పేద మధ్య తరగతి విద్యార్థులకు విద్యాబోధన చెప్పకుండా పాఠశాలకు మద్యం తాగి వస్తున్నారని అన్నారు. పాఠశాలకు తాగి వచ్చిన ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని వారు అన్నారు. పాఠశాలకు తాగి వస్తున్న ఉపాధ్యాయులను విచారణ జరిపి, వారిని సస్పెండ్ చేఆయలని వారు డిమాండ్ చేశారు. లేని యెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వి.సిద్దు, జిల్లా కమిటీ సభ్యులు రవితేజ, బాలు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదు, సీజనల్ వ్యాధులపై కళాజాత

-సాంస్కృతిక సారధి కళాకారుల ప్రదర్శన



మంగపేట రూరల్ ప్రభాతవార్త:

కలెక్టర్, డిపిఆర్ఓ ఆదేశాల మేరకు మంగపేట మండలంలోని నరసింహ సాగర్, మల్లూరు, తిమ్మంపేట గ్రామాల్లో మంగళవారం తెలంగాణ సాంస్కృతిక సారధి రాగుల శంకర్ బృందం చేత ఓటర్ నమోదుపై అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమలో 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటరు నమోదు చేసుకోవాలని భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును అందరు సద్వినియోగం చేసుకోవాలని కళాకారులు అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఆటపాటలతో ప్రజలకు అర్థమయ్యే రీతిలో తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నరసింహ సాగర్ గ్రామపంచాయతీ కార్యదర్శి పి.రూప్ సింగ్ , తిమ్మంపేట గ్రామపంచాయతీ కార్యదర్శి టి.దివ్య ప్రియ, కళాకారులు మార్త రవి, గోల్కొండ బుచ్చన్న, ఈర్ల సాగర్, కనకం రాజేందర్, రేలా విజయ్, అమ్మఆపట తిరుపతి, రేలా కుమార్, ఉంద్రతి భాస్కర్, గోల్కొండ నరేష్, గౌరారపు రాజు, కామెర దీపక్, మొగిలిచర్ల రాము, శోభ, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత చేపల పంపిణీ

కన్నాయిగూడెం ప్రభాతవార్త:



కన్నాయిగూడెం మండల కేంద్రంలో జడ్పీటీసీ నామ కరం చందు గాంధీ, ఎంపీపీ సమ్మక్క ఆధ్వర్యంలో ఉచిత చేప పిల్లల పంపిణీ చేశారు. మండలంలో సుమారు 41 కుంటలు, చెరువులు కలిపి 5 లక్షల 30 వేల చేప పిల్లలు పంపిణీ చేయడం జరిగిందని జడ్పీటీసీ అన్నారు. అలాగే జిల్లా పేసా కో ఆర్డినేటర్ ప్రభాకర్ మాట్లాడుతూ.. చేపల్లో రవ్వ, కొరమ్మీను, బంగారు తీగా మొదలైన చేపపిల్లలు పంపిణీ చేసామని అన్నారు. ఈ మంచి అవకాశాన్ని గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్య్కంమలో పేసా కోఆర్డినేటర్ కొమరం ప్రభాకర్, జిల్ల రైతు సమన్వయ అధ్యక్షులు పల్ల బుచ్చయ్య, మండల కో ఆప్షన్ సభ్యుడు అప్సర్ పాష, తహసిల్దార్ సలీమ్, జిల్లా అధికారి శ్రీపతి, ఆర్ఐ గణేష్, రాజన్న పేట సర్పంచు ప్రభాకర్, కార్యదర్శి స్రవంతి, తుడుందెబ్బ నాయకుడు పొడెం బాబు, శోభన్, ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన బిజెపి గ్రామ పార్టీ అధ్యక్షుడు

**-పార్టీలోకి ఆహ్వానించిన బిఆర్ఎస్ నాయకులు**



**రాయపర్తి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త**

మండలంలోని మైలారం గ్రామ బిజెపి గ్రామ పార్టీ అధ్యక్షుడు లేతకుల రంగా రెడ్డి బిజెపి పార్టీని వీడారు. ఆయనతో పాటు వివిధ పార్టీ నాయకులు గట్ల యాకంభ్రం, పరుపాటి శ్రీపాల్ రెడ్డి మంగళవారం టీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి జడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, సర్పంచ్ లేతాకుల సుమతియాదవ రెడ్డి, గులాబీ కండువాలు కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పార్టీ ప్రదాన కార్యదర్శి గుడెల్లి వెంకన్న, పార్టీ నాయకులు గుడెల్లి వెంకటయ్య, బైరు యాకయ్య, సంధి రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘం భవనాన్ని పరిశీలించిన బిఆర్ఎస్ నాయకులు



**రాయపర్తి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ఐకేపి మహిళా సంఘం భవన నిర్మాణ పనులను మంగళవారం ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల రైతు బంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలతో భవనాన్ని నిర్మించాలని అన్నారు. సకాలంలో బిల్డింగ్ పనులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఏఈ కిరణ్, ఏపిఎం కిరణ్ కుమార్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మార్గం సారంగం, సర్పంచ్ గారే నర్సయ్య, ఎంపీటీసీ ఐత రామ్ చందర్, సీసీ యాదగిరి, గ్రామ పార్టీ అధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్, ప్రదాన కార్యదర్శి చందు రామ్, పార్టీ ముఖ్య నాయకులు పరుపాటి రవీందర్ రెడ్డి, గుడెల్లి వెంకన్న, ఎండీ అక్బర్, చిల్వేరు సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన నిరుద్యోగ యువతీలకు సువర్ణ అవకాశం

ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:

సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ఏటూరునాగారం ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో గల గిరిజన నిరుద్యోగ యువతీలు(బాలికలు) అభ్యర్థులకు నిర్మాణ్ సంస్థ, హైదరాబాద్ వారి ద్వారా యూత్ ట్రైనింగ్ సెంటర్, జాకారం, ములుగు జిల్లా నందు, 2 నెలలు వెబ్ మొబైల్ అప్లికేషన్ కోర్స్ నందు ఉచిత శిక్షణ ఇవ్వబడును అని ఏటూరునాగారం ఐటీడీఏ పీఓ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణ కోర్సులో హెచ్‌టిఎంఎల్, జావా, జావా స్క్రిప్ట్, పిహెచ్‌పి, సిఎస్ఎస్, బూట్ స్ట్రాప్ ఈ సాఫ్ట్ వేర్ రంగములు నేర్పించడం జరుగుతుంది. శిక్షణ అనంతరం సాఫ్ట్ వేర్ కంపెనీల యందు ఉద్యోగ అవకాశాలు కల్పించబడును అని తెలిపారు. కావున ఆసక్తి కలిగిన గిరిజన నిరుద్యోగ యువతులు(బాలికలు) అభ్యర్థులు తమ యొక్క విద్యా ధ్రువ పత్రములు తీసుకొని ఈనెల 21న యూత్ ట్రైనింగ్ సెంటర్ జాకారం నందు జరిగే ఇంటర్వ్యూకు హాజరు కాగలరని తెలిపారు.

# ఊరురా కొలువుతీరిన బొజ్జ గణపయ్య

నల్లబెల్లి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త
భాద్రపద చవితిని వినాయక చవితిగా భక్తులు అంగరంగ వైభవంగా నవరాత్రులు జరుపుకు నేందుకు ఉత్సవ కమిటీలుగా ఏర్పడి మండపాలు ఏర్పాటు చేసి అందులో ఆ బొజ్జ వినాయకుని ప్రతిష్ఠించుకుని మనసారా పూజలు భజనలు చేస్తారు.ఈ నేపథ్యంలో సోమవారం వినాయక చవితి సందర్భంగా మండలంలోని అన్ని గ్రామా లలో కుల సంఘాలు యువజన సంఘాలు వివిధ పాపుల సముదాయాలు కళా సంస్థలు ప్రైవేటుసంస్థలు,గణపతి మండపాలను ఏర్పాటు చేసుకొని అందులో శక్తి కొలది గణపతి విగ్రహాలను ప్రతిష్ట చేసుకున్నారు.కొన్ని చోట్ల మట్టి గణపతి విగ్రహాలు ఆకర్షనీయంగా భక్తులకు దర్శనమిచ్చాయి.మండల కేంద్రంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం సమీపంలో గల వాగ్దేవి కళా సంస్థ ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహం పలువురు భక్తులను ఆకట్టుకుంది. ముందుగా మట్టి విగ్రహాల ద్వారా ప్రకృతి కాపాడుకునే విధంగా ఉండేందుకు దోహద పడతాయని ప్రజలకు అవగాహన కల్పించేందుకు వాగ్దేవి కళా సంస్థ నిర్వాహకులు మట్టి గణపతి విగ్రహంతో మండల కేంద్రంలో ప్రదర్శన నిర్వహించారు.అనంతరం విగ్రహ దాత కూన వెంకటేశ్వర్లు మౌనిక దంపతులచే విగ్రహాన్ని ప్రతిష్టించారు.పురోహితులు వెంకటేశ్వర్లు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నిర్వాహకులు, యువజన సంఘాల నిర్వాహకులు, షాపింగ్ కాంప్లెక్స్ సముదాయాల సభ్యులు, కుల సంఘాల సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.






## నియోజకవర్గ ప్రజలందరికీ వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు

-ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



నర్సంపేట, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త
నియోజకవర్గ ప్రజలందరికీ వినాయక చవితి పండుగ శుభాకాంక్షలును ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తెలియజేశారు.వినాయక చవితి పండుగను పురస్కరించుకుని మంగళవారం క్యాంపు కార్యాలయం నందు గణేశుడికి ప్రత్యేక పూజలు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి దంపతులు నిర్వ హించారు.ఈ పండుగ సందర్భంగా నర్సంపేట నియోజకవర్గ ప్రజల ఒదరూ ఆయు రారోగ్యాలతో, సుఖ- సంతోషాలతో, పాడి- పంటలతో, నిండు నూరేళ్ల వర్ధిల్లాలని,ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఎల్లవేళలా మీ అందరికీ ఉండాలని ఎమ్మెల్యే కోరుకున్నారు.

# ప్రతి గ్రామంలో పక్కా రోడ్ల ఏర్పాటు ప్రభుత్వ లక్ష్యం

నల్లబెల్లి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త
ప్రతి గ్రామంలో పక్కా రోడ్లు ఏర్పాటు చేసి అభివృద్ధిలోకి తీసుకురావడమే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని ఆ పార్టీ మండల కన్వీనర్ ఊడుగుల ప్రవీణ్ గౌడ్ పేర్కొన్నారు.మండల కేంద్రం సమీపము నుండి స్థానిక రైతు గద్ద సారయ్య వ్యవసాయ భూమి నుండి లెంకాలపల్లి శివారు అనుములపల్లె వరకు 1.20 కిలోమీటర్ దూరం బీటీ రోడ్డు నిర్మాణం కోసం 19 లక్షల రూపాయలు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మంజూరి చేయించడంతో సోమవారం నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ సందర్భ ంగా ప్రవీణ్ గౌడ్ మాట్లాడుతూ గతంలో నియో జకవర్గంలో ఎన్నడూ లేని విధంగా ఎమ్మెల్యే పెద్ది చొరవతో అనేక అభివృద్ధి పనులు జరిగాయని ఆయన గుర్తు చేశారు.దీనికి అను గుణంగానే అనేక సంవత్సరాలుగా అను ములోనిపల్లి రోడ్డు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని గమనించిన ఎమ్మెల్యే పెద్ది ఈ నిధులు మంజూరు చేశారని ఆయన పేర్కొన్నారు.త్వరితగతిన పనులు చేపట్టి పక్కా రోడ్డు నిర్మాణం లక్ష్యంగా ముందుకు సాగు తామన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ శెట్టిపల్లి మరళీధర్ రావు, సర్పంచ్ మేకల లక్ష్మి సాంబయ్య, ఉపసర్పంచ్ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కొత్తపెల్లి అశోక్, నాయకులు కస్తూరి రవీందర్, రైతు సంఘం నాయకులు మేకల సాంబయ్య, బోయిని పోష కాలు, రాజు, ఒడెలు, గాదం శ్రీనివాస్, కుమార స్వామి, ముసుకు కుమారస్వామి, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.



## గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

నర్సంపేట, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త



గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. నర్సంపేట పట్టణం మదన్న పేట చెరువు కట్టపై రామ లింగేశ్వర స్వామి దేవాలయం నందు ఈత సంఘం నర్సంపేట అధ్యక్షులు శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి పూజలు ప్రారంభించగా గణనాధుడికి టెంకాయలు పూలు పసుపు కుంకుమ వస్త్రం జంజనంతో గజమాలతో పూజలు నిర్వహించగా భక్తులు ప్రసాదము పులిహోర దద్దోజనం వరవాన్నం ఉండ్రాలతో ఎలుక మహారాజుకు నైవేద్యం స్వీక రిస్తూ గణనాథుని పూజలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దంపతులు కొల్లూరి లక్ష్మీనారాయణ పద్మ, చిదిరాల శరత్ శారద, పంబి చంద్రమౌళి, గండి సంతోష్, ఆకుతోట రాజేందర్ తేజ శ్రీ, దూడల శ్రీనివాస్ మంజుల, శ్రీను, శోభన్, కమటాల బుచ్చయ్య, రాజయ్య, రాజేష్ రాణి, కన్నయ్య తదితర భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామగ్రామాన కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి



దుగ్గొండి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త
గ్రామగ్రామాన కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే విధంగా ప్రతి ఒక్కరు పాటుపడాలని నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మండలంలోని గిర్నిబావిలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటా సోనియా గాంధీ విజయ భేరి సభలో ఇచ్చిన 6 గ్యారెంటీలను ప్రజలకు చేర్చాలని అవగాహన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి మహిళకు రూపాయలు 2500,రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లిన మహిళలకు బస్సు ప్రయాణం ఉచితం,గ్యాస్ సిలిండర్ 500లకే,రైతులకు ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేస్తాము.రైతులకు పెట్టుబడి సహాయం ఒక ఎకరానికి రూ.15 వేల చొప్పున ఇస్తామని చెప్పారు.రైతు కూలీలకు 12 వేల రూపాయలు ఇందిరమ్మ ఇల్లుకి 5 లక్షల సహాయం,ఆరోగ్య శ్రీలో 10 లక్షల ఉచిత వైద్యం అని చెప్పారు.కాంగ్రెస్ పార్టీ కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా నిరంతరం పాటుపడాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రల్ల బాబు, మాజీ జెడ్పిటీసీ జన్ను సారయ్య, చెన్నూరి కిరణ్ రెడ్డి, బలిగే నర్సింగరావు, సర్పంచ్ ఇంగోళీ రాజేశ్వర్ రావు, వేముల ఇంద్రదేవ్, ప్రవీణ్, వలస రాంమూర్తి, దజ్యానాయక్, పెండ్లీ వెంకన్న, పొగాకు వెంకన్న, నల్లా యాది రెడ్డి, జయరాం, మహేందర్ రెడ్డి, శ్రీధర్, నరేష్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఆర్ఐ శానబోయిన రాజ్‌కుమార్ సౌండ్స్ బాక్స్‌లు అందజేత



దుగ్గొండి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త
మండలంలోని పోనకల్ గ్రామంలో ముదిరాజ్ యూత్ అసోషియేషన్ ఆధ ర్యంలో వినాయకున్ని ప్రతిష్టాపన చేశారు. మంగళవారం తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కన్వీనర్ ఎన్ఆర్ఐ విభాగం శానబోయిన రాజ్‌కుమార్ జెబిఎల్ సౌండ్ బాక్స్‌లు అంపిల్ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొమ్మగాని ఊర్మిళ వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ బండి జగన్నాథం, సూరవ్ రాజేశ్వర్ రావు, పిల్లల వేణు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకుడిని తయారు చేసిన విద్యార్థి

నర్సంపేట, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త



మట్టి వినాయకుడిని తయారు చేసిన విద్యార్థిని గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు ప్రశంసించారు.పర్యావరణ పరిరక్షణకు ఓ విద్యార్థి సంకల్పించాడు.తనకు ఆలోచన వచ్చిందే తడవుగా మట్టిని సేకరించి అచ్చం వినాయకుడిని తయారు చేసి తన ప్రతిభను చాటుకున్న విద్యార్థి ఉదంతం ఇది.చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన కుండె రిషి కుమార్ అనే విద్యార్థి నర్సంపేట పట్టణంలోని గీతాంజలి డిజి స్కూల్లో 8వ తరగతి చదువుతున్నాడు.పర్యావరణాన్ని పరిరక్షిద్దాం మట్టి గణపతిని పూజిద్దాం అని పర్యావరణ పరిరక్షకులు,మేధావులు, ఉపాధ్యాయులు ప్రతి వినాయక చవితి సందర్భంగా చెబుతున్న మాటలు ఇవి.మన భక్తి శ్రద్ధలతో పాటు పర్యావరణ పరిరక్షణ తన బాధ్యతగా విద్యార్థి రిషికుమార్ సోమవారం వినాయక చవితి పర్వదినం సందర్భంగా మట్టితో వినాయకుడిని తయారు చేసి సాయంత్రం పూజలు నిర్వహించారు.కాగా పర్యావరణ పరిరక్షణ రక్షణకు రిషికుమార్ మట్టి వినాయకుడిని తయారు చేసి పలువురు విద్యార్థులకు ఆదర్శంగా నిలిచిన విద్యార్థి రిషికుమార్‌ను గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు అభినందించారు.

## సర్వేపల్లి అవార్డుకు గోపాల్ రెడ్డి ఎంపిక

చెన్నారావుపేట, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త



చెన్నారావుపేటలోని సిద్దార్థ విద్యా సంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి ప్రఖ్యాత డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అవార్డుకి ఎంపికయ్యారు.సమాజ శ్రేయస్సు ధ్యేయంగా ప్రతి ఏటా వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన వారిని గుర్తించి శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ గత 19 సంవత్సరాల నుండి సత్కరిస్తుంది.20వ వార్షికోత్సవం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రముఖ విద్యావేత్త ఏది తనంత తానై నీ దరికి రాదు శోధించి సాధించాలి అన్న శ్రీశ్రీ మాటలను నిజం చేస్తూ నర్సంపేట నగరంలో సిద్దార్థ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్‌ను స్థాపించి ఎంతోమంది ఉపాధ్యాయులకు,అధ్యాపకులకు మరియు ఇతర సిబ్బందికి జీవనోపాధిని కల్పిస్తూ తెలంగాణలో అన్ని పాఠశాలలకు కళాశాలలకు ఆదర్శంగా నిలుస్తున్నారు.ఇందుకు గోపాల్ రెడ్డిని ఎంపిక చేయడం జరిగిందని ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అమరేష్ తెలిపారు.ఈ అవార్డును ఈ నెల 24న ఖమ్మంలో నిర్వహించే కార్యక్రమంలో తెలంగాణ ట్రాన్స్‌పోర్ట్ మినిస్టర్ గౌరవ పువ్వాడ అజయ్ కుమార్ మరియు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేయనున్నట్లు తెలిపారు.

## నాణ్యమైన మందులను వాడండి అధిక దిగుబడులు పొందండి

నల్లబెల్లి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త
శాస్త్రవేత్తలు సూచించిన నాణ్యమైన మందులను సాగుబడిలో వాడి అధిక దిగుబడులు పొందాలని సుపీరియర్ అగ్రి సైన్సెస్ కంపెనీ ప్రతినిధి,సేల్స్ ఆఫీసర్ రాజు పేర్కొన్నారు.మండల కేంద్రం సమీపంలోని మంగళవారం సుపీరియర్ అగ్రి సైన్సెస్ కంపెనీ ఆధ్వర్యంలో స్థానిక రైతు కొత్తపెల్లి రమణాచారి వ్యవసాయ పొలంలో క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు.వరి పంటపై వచ్చే ఆకు ముట్టు పురుగు ముగిపురుగు లద్దె పురుగు నివారణకు పై కంపెనీ సంబంధించిన దాలర్ అనే పురుగుల మందు సమర్థవంతంగా పనిచేసే అన్నదాతకు ఎలాంటి నష్టం వాటిల కుండా అధిక దిగుబడి పొందేందుకు దోహదపడుతుందన్నారు. దీనిపై రైతు రమణాచారి మాట్లాడుతూ వరి సాగులో కీటకాల నివారణ కోసం డాలర్ అనే క్రిమిసంహారక మందును ఉపయోగించడంతో పూర్తిగా నష్టపరిచే కీటకాలను సమూలంగా నివారించడం జరిగిందన్నారు. సుపీరియర్ వారి ఉత్పాదనలు వాడడం వల్ల రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లవని ఆయన పేర్కొన్నారు.సంబంధిత కంపెనీ మందులు కేంద్రంలోని శ్రీనివాస ఫెర్టిలైజర్ షాపుల్లో అందుబాటులో ఉంటాయని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగపరుచుకొని కీటకాల బారినుండి పంటను కాపాడుకొని అధిక దిగుబడులు పొందాలని కంపెనీ ప్రతినిధులు రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రతినిధులు రవి, రాజు, అమరేందర్, శ్రీనివాస్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# రిజర్వేషన్ల దోపిడీదారుల కొమ్ముకాస్తున్న బిజెపి

**ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు ఫీరయ్య మాదిగ**

**ఎంఈఎఫ్ జిల్లా కో ఆర్డినేటర్ ఎన్. నర్సయ్య మాదిగ**



**ములుగు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త :**
ఎస్సీ రిజేర్వషన్ల వర్గీకరణకు పార్లమెంట్ ద్వారా చట్టబద్ధత కల్పించే ప్రక్రియను జాప్యం చేయడం ద్వారా రిజర్వేషన్లు 70 ఏళ్లు దోపిడి చేస్తున్న వారికి బిజెపి కొమ్ముకాస్తుందని ఎమా ్ర ర్పీఎస్, ఎంఎస్పి ములుగు జిల్లా ఇంచార్జ్, జాతీయ నాయకులు గుగ్గిళ్ల పీరయ్య మాదిగ ధ్వజమెత్తారు. జిల్లా కలెక్టరేట్ ముందు ఎమా ్ర ర్పీఎస్ అనుబంధ సంఘం ఎంఈఎఫ్ జిల్లా సమన్వయ కర్త నెమలి నర్సయ్య మాదిగ ఆధ్వర్యంలో మంగళవారం చేపట్టిన ధర్నా నిరసన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాటా ్లడారు. ఈ నెల 18న ప్రారంభమైన ప్రత్యేక పార్లమెంటు సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టడాన్ని స్వాగతిస్తున్నామని, కానీ డెబ్బై ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలిపిన బిజెపి ప్రస్తుతం సంపూర్ణ మెజారిటీతో కేంద్రంలో అధికారంలో ఉండి కూడా బిల్లు పెట్టడం లేదని అన్నారు. వరంగల్ లో రెండు నెలల క్రితం ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఇచ్చిన మాటకే విలువ లేకపోతే ఈ దేశాన్ని పాలించే నైతిక విలువ బిజెపి లేదని తెలిపారు. సిడబ్ల్యుసిలో ఎస్సీ వర్గీకరణ మీదా తీర్మాణం చేయకుండా కాంగ్రేస్ మాదిగల పట్ల మరోసారి వ్యతిరేకతను చాటుకుందని పేర్కొన్నారు. మాదిగలకు ద్రోహం చేసిన బిఆర్ఎస్ నాయకులు ఓట్ల కోసం తమ ఇళ్లకు రావద్దని ఆయన హెచ్చరించారు. ఎస్సీ వర్గీకరణ కోసం 22వ తేదీ వరకు డిల్లీలో మహాధర్నా జరుగుతుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా కో ఇంచార్జ్ ఏకు శంకర్ మాదిగ, నాయకులు వావిలాల స్వామి, కల్లెపల్లి రమేష్, కాడెపాక శ్యాం, మల్లేష్, సాంబశివరావు మాదిగలు, జన్ను సుధాకర్, మరాటి రవీందర్, పడిదల సతీష్ తదితర నాయకులు పాల్గొన్నారు

# ఎన్‌హెచ్ఆర్‌సి జిల్లా అడహక్ కమిటీ ఏర్పాటు

**ములుగు జిల్లా ఇంచార్జ్ పెట్టెం రాజు**

**ములుగు జిల్లా కన్వీనర్ కుంట ఏడుకొండలు**





**ములుగు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త :**
జాతీయ మానవ హక్కుల కమిటీ ములుగు జిల్లా పాత కమిటీని కొన్ని అనివార్య కారణాల వలన రద్దుచేసి తాత్కాలిక జిల్లా కమిటీని ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర అధ్యక్షులు మొగుళ్ళ భద్రయ్య తెలిపారు. ములుగు జిల్లా ఇంచార్జ్‌గా ములుగు పట ్టణానికి చెందిన పెట్టెం రాజు, జిల్లా కన్వీనర్‌గా మంగపేట గ్రామానికి చెందిన కుంట ఏడుకొండలును కో కన్వీనర్‌లుగా మల్యాల మనోహర్, ఎస్. ప్రవీణ్, గుర్రం సుభాషిణి, అధికార ప్రతినిధులుగా గాదె శ్రీనివాసాచారి, బొచ్చు రాజేందర్ లను నియమించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సంయుక్త కార్యదర్శి పోలోజు రామ్మూర్తి, ఈసీ సభ్యులుగా పిల్లల రాణి, హరికృష్ణ, రియాజ్, సంజీవ్ తప్ప మరెవరు లేరని రాష్ట్ర కమిటీ స్పష్టం చేశారు.

# గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ బధిలీలు వెంటనే చేపట్టాలి

**టిఎస్ టిడబ్ల్యూ టియు జిల్లా ప్రధాన కార్యదర్శి రవి**

**ఏటూర్‌నాగారం, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:**
గిరిజన సంక్షేమ విద్యాశాఖలో పని చేస్తున్న ఉపాధ్యాయుల బధిలీల ప్రక్రియను వెంటనే చేపట్టాలని టిఎస్ టిడబ్ల్యూ టియు ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి రవి జబ్బా రవి డిమాండ్ చేశారు. స్థానిక ఐటిడీఏ కార్యాలయ ప్రాంగణంలో టిఎస్ టిడబ్ల్యూ టియు అత్యవసర సమావేశాన్ని మండల అధ్యక్షుడు అన్నవరం వెంకటేశ్వర్లు అ ధ్యక్షతన నిర్వహించిన సమా వేశానికి ముఖ్య అతిధిగా రవి హాజరై మాట్లాడుతూ గిరజన సంక్షేమ విద్యాశాఖలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు వెంటనే బధిలీలు నిర్వహించడానికి సీటిడబ్ల్యూ సర్క్యులర్ జారీ చేస్తూ బధిలీల ప్రక్రియ వెంటనే చేపట్టాలన్నారు. డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్‌లో బధిలీల ప్రక్రియ ప్రారంభమై పూర్తి కావొచ్చిందని, ఉపాధ్యాయులు నూతనంగా జాయిన్‌లు కావడం కూడా జరిగిందని,కానీ నేటికి గిరిజన సంక్షేమశాఖలో ఎటువంటి కదకలికలు లేవని



వెంటనే గిరిజన సంక్షేమశాఖ కమిషనర్ స్పందించి బధిలీల ప్రక్రియను ప్రారంభించి అక్టోబర్ 3 వరకు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్. సమ్మయ్య, ప్రకాశరావు, బాబూరావు, సీహెచ్. సమ్మయ్య, శ్రీనివాసరావు, బుచ్చయ్య, భానోత్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కొలువుదీరిన గణనాధులు

**నవరాత్రులు విశేష పూజలందుకోనున్న గణపయ్యలు**



**ఏటూర్‌నాగారం, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని వివిధ గణేష్ మండలల్లో గణనాధులు కొలువుదీరారు. భాద్రపద శుద్ద చవితి నుండి 9 రోజులు విశేష పూజలు అందుకోనున్న సర్వగణాలకు అధిపతి లంబోధరుడు స్థానిక గణపతి ఉత్సవ కమిటీలో గణపతి నవరాత్రుల సందర్భంగా పలు వీధులలో ఏర్పాటు మండపాలకు విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరణలు చేసి పోటా పోటీగా సుందరంగా తీర్చిదిద్దారు. ఆట, పాటలతో, నృత్యాలతో, డీజే సాంగ్‌ల మధ్య గణనాధులను ఊరేగింపుగా తీసుకొని వచ్చి ఆయా మండపాలలో కమిటీల వారు శాస్త్రోక్తంగా అత్యంత భక్తి శ్రద్దలతో తొలి రోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి నవ రాత్రులు మొదలు కావడంత పలు వీధులలో సందడి వాతావరణం నెల కొంది. స్థానిక రామాలయంలో, శివాలయంలో, సాయి బాబా ఆలయం లో, వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ ప్రాంగణమందు, మరియు వివిధ ప్రధాన కూడళ్లలో గణనాధులు కొలువుదీరారు. గణేష్ ఉత్స వాల సందర్భంగా స్థానిక పోలీసులు గణేస్ ఉత్స వాలను ప్రశాంతంగా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని, మండపాల వద్ద మహిళలకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు పాటించాలని ఆయా కమిటీలకు సూచించారు. రాత్రి వేళల్లో మండపాల వద్ద ఉత్స వ కమిటీ సభ్యులు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. గణపతి నవరాత్రులను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు.

## వాడ వాడలా గణనాధుడు



**మంగపేట సెప్టెంబర్18, ప్రభాతవార్త**
మంగపేట మండలంలో వినాయక చవితి పండుగను ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల్లో వాడవాడలా వినాయకుల విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఉదయం నుండే భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నిత్యం వినాయకుడికి ప్రత్యేకంగా రకరకాల ప్రసాధాలను భక్తులు తయారు చేస్తారు. గ్రామాల్లో పండుగ వాతావరణం మొదలైంది. ఉదయం నుండే ఇతర ప్రాంతాల నుండి కొనుగోలు చేసిన విగ్రమాలను గ్రామంలో వాహనాల్లో వినాయక విగ్రహాలను డప్పు చప్పుల్లతో, నృత్యాలతో రంగులు చల్లుకుంటూ ఊరేగింపుగా తీసుకువెళ్ళి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపాల వద్దకు విగ్రహాలను తీసుకు వెళ్ళి అక్కడ ఏర్పాటు చేశారు. వినాయక చవితి వస్తుందంటే చాలు వారం రోజుల ముందు నుండే సందడి వాతావరణం మొదలవుతుంది గ్రామాల్లో చిన్న పిల్లల వద్ద నుండి పెద్ద వయస్సు ఉన్న వారు గ్రామాల్లో చందాల కోసం తిరిగి విగ్రహాన్ని కొనుగోలు చేసిఒక చోట ఏర్పాటు చేస్తారు. పండుగ మొదలైన నాటి నుండి నవరాత్రులు 9రోజులు వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజా కార్య క్రమాలు నిర్వహిస్తారు. దీనికి ప్రత్యేక కమిటీల ఆధ్వర్యంలో నడుస్తాయి. నేటి నుండి 9రోజుల పాటు నవరాత్రులు జరుగుతాయి దీనికి కమిటీ వారు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# ములుగు వార్త

## పోలీస్ అతిథి గృహాన్ని ప్రారంభించిన ఎస్పీ



**ములుగు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త :**
ములుగు పాత పోలీస్ స్టేషన్ భవనాన్ని ఓఎస్‌డి కార్యాలయ అవ సరాలకు అనుగుణంగా పునర్నిరి ్మ ంచగా ములుగు జిల్లా ఎస్ప ీ గౌస్ ఆలం మంగళ వారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడారం జాతర సందర్భంగా వివిధ సందర్భాల్లో జిల్లాకు విచ్చేసినప్పుడు పోలీస్ అతిథి గృహంలో సరి అయిన వసతులు లేదనందున పూర్తి ప్రణాళికతో అతిథి గృహాన్ని నిరి ్మంచడానిక కృషిచేసిన ఓఎస్‌డి, ఆర్.ఐ వెంకటనారాయణ కు ఆయన అభినందనలు తెలిపారు. కాగా డిటిసి జాకారంలో ఏర్పాటు చేసిన డాగ్ కెన్నెల్‌ను ఓఎస్‌డి సంకీర్తన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ ఆపరేషన్స్ సంతోష్, ఆర్.ఐ కిరణ , ఆర్ఎస్ఐ గోపీచంద్, ఏఆర్ఎస్ఐ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏటూరునాగారం డివిజన్ చేయాలని

**సిఎస్‌ను కలిసిన ములుగు ఎమ్మెల్యే సీతక్క**



**ములుగు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త :**
ఏటూరునాగారం డివిజన్ తో పాటు మల్లంపల్లిని మండ లంగా ప్రకటించాలని కోరుతూ ములుగు ఎమ్మెల్యే సీతక్క రాష్ట్ర చీఫ్ సెక్రటరీ శాంత కుమారిని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఏటూరునాగారం మండలం చుట్టు ప్రక్కల ఆరు మండలాలు ఉన్నాయని వీటిని కలిపి ఏటూరునాగారం డివిజన్‌గా చేయాలని ఆమె వినతి పత్రం ఇచ్చారు. అలాగే మల్లంపల్లి ప్రాంతం ప్రజల ఆకాంక్ష మేరకు మల్లంపల్లి మండలాన్ని ఏర్పాటు చేయాలని సీతక్క కోరారు.

## 15వ రోజుకు చేరిన రిలే నిరసన దీక్ష

**పార్లమెంట్ సమావేశాలతో సమ్మె వాయిదా**

**సమగ్ర శిక్షా సంఘం జిల్లా అధ్యక్షులు భాస్కర్ రెడ్డి**



**ములుగు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త :**
ములుగు జిల్లాలో జరుగుతున్న సమగ్ర శిక్షా ఉద్యోగుల రిలే నిరాహార దీక్షలు సోమవారం నాటికి 15వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు చల్లా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ 18 నుండి 22 వ తారీఖు వరకు పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నందున సమ్మె నిర్ణయం వాయిదా వేశామని ఆయన తెలిపారు. రాష్ట్రంలో పనిచేస్తున్న 22 వేల మంది సమగ్ర శిక్షా ఉద్యోగులను వెంటనే విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని, ఆ లోపు కనీస వేతన స్కేల్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో ప్రధాన కార్యదర్శి సోమిడి కరుణాకర్, కోశాధికారి కుమార్ పాడియా, సభ్యులుపాల్గొన్నారు.

## పెరిక కుల సంఘం జిల్లా కమిటీ ఎన్నిక

**అధ్యక్షుడిగా దిడ్డి మెహన్ రావు**

**ప్రధాన కార్యదర్శిగా పెట్టెం రాజు**



**ములుగు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర పెరిక కుల సంఘం (పురగిరి క్షత్రియ) ఆత్మీయ సమావేశం మేడారం సమ్మక్క సారలమ్మ సన్నిధిలో జరిగింది. సంఘం జిల్లా అధ్యక్షుడిగా దిడ్డ ి మోహన్ రావు, గౌరవ అధ్యక్షుడిగా బియ్యాల కుమార స్వామి, ప్రధాన కార్యదర్శిగా పెట్టెం రాజు, ఉపాధ్యక్షులు యగ్గడి కోటయ ్యలను ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కమిటీ నియామకానికి సహకరించిన అసోసియేట్ అధ్యక్షులు సుంకరి ఆనంద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కీత విజయ్ కుమార్, పరపతి సంఘం ప్రధాన కార్యదర్శి

# కొలువు తీరిన వినాయకులు

**మట్టి విగ్రహాలకు జై కొట్టిన భక్తులు**

**ఇంటింటా పండుగ వాతావరణం**

**వాడ వాడల్లో వెలిసిన మండపాలు**

**భూపాలపల్లి, సెప్టెంబర్19, ప్రభాతవార్త:** వినాయక చవితి పర్వదినంను పురస్కరించుకొని విఘ్నాలను తొలగించే బొజ్జ వినాయకులను అత్యంత భక్తి శ్రద్దలతో ఇంటింటా నిలిపిన భక్తులు అత్యంత వైభవంగా పూజలు నిర్వహించారు. వినాయక చవితి పర్వదినం రోజున కాలుష్య రహిత మట్టి విగ్రహాలను అనేక మంది కొనుగోలు చేసి ఇంటిలో పూజా కార్యక్రమాల మధ్య చిన్నాపెద్దలతో కలసి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఇంటిల్లిపాదిని శుద్దిచేసి వినాయక చవితి పండుగ సందర్భంగా ఇంట్లో పలు రకాల పిండి వంటలను చేసి దూపదీప నైవేద్యాలతో ఏకదంతునికి పూజలు చేశారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్, గణేష్ చౌక్ ల వద్ద పూజకు అవసరమైన రకరకాల కూరగాయలు, పూలు, పండ్లు, పలు రకాల ఆకులు అమ్మకాలు చేయగా పట్టణంలోని భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి కొనుగోలు చేశారు. దీంతో ఈ ప్రాంతాలు రద్దీగా మారాయి. అంతే కాకుండా పట్టణంలోని సింగరేణి, సింగరేణీయేతర పలు కాలనీలకు చెందిన నవరాత్రి ఉత్సవ కమిటీల ఆద్వర్యంలో ఆయా వాడలలో మండపాలను ఏర్పాటు చేసి బ్యాండ్ మేళాలతో విగ్రహాలను పలు వాహనాలలో తీసుకువచ్చిన అనంతరం పూజ కార్యక్రమాల మధ్య ఏకదంతుని విగ్రహాలను ప్రతిష్ఠించారు. అంతకు ముందు మండపాలను రంగురంగుల పూలు, మామిడి ఆకులతో అలంకరించుకున్నారు. పట్టణంలో ఆత్మీయతా సొసైటి, ఆర్యవైశ్య సంఘం, స్వర్ణకారుల సంఘం, సింగరేణి కాలరీస్ కంపనీ లిమిటెడ్ ఆద్వర్యంలో కార్మిక కుటుంబాలకు మట్టి విగ్రహాలను అందజేశారు.

**లక్ష్మినగర్ లో విగ్రహ ప్రతిష్ఠాపణ...**

పట్టణంలోని లక్ష్మినగర్ గణపతి కమిటీ ఆద్వర్యంలో మండపంను ఏర్పాటు చేయగా బుధవారం కౌన్సిలర్ ముంజాల రవీందర్, కమిటీ మెంబర్లు మంద సంపత్, పెరుమాళ్ల చంద్రమౌళి, కటుకోజ్వల రాజు, తౌటం వెంకటేశ్వర్లు, మంద శంకర్, బేతి సమ్మయ్య, నిరగే సమ్మయ్య, బుర్ర వెంకటేశ్వర్లు, అయిత లక్ష్మారెడ్డి, సంజీవరావు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.





## మెగా జాబ్‌మేళాను నిరుద్యోగ యువత వినియోగించుకోవాలి

**జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**

**పాలకుర్తి, సెప్టెంబరు 19 ప్రభాతవార్త :** మండలకేంద్రంలో నేడు(బుధవారం) బృందావన్ గార్డెన్ లో నిర్వహించే నియోజకవర్గస్థాయి మెగాజాబ్ మేళాను నిరుద్యోగ యువతీ యువకులు వినియోగించుకోవాలని జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని బృందావన్ గార్డెన్ లో నిర్వహించే మెగాజాబ్ మేళా ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబ్‌మేళాలో సుమారు 80కంపెనీలు పాల్గొంటాయని, 13వేల ఉద్యోగాల భర్తీకోసం ఈ జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖమంత్రి ఎర్రబెల్లిన దయాకర్‌రావు ఆధ్వర్యంలో ఈ జాబ్‌మేళ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పదవ తరగతి ఆపైన చదువుకున్న విద్యార్థులు (కొన్ని జాబ్‌లకు ఎలాంటి విద్యార్హతలు అవసరం లేదు) సంబంధిత సర్టిఫికెట్లు పట్టుకుని ఉదయం9గంటలకు హాజరు కావాలని ఆయన కోరారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ప్రజాధరణ చూసి ఓర్వలేక చంద్రబాబును అరెస్ట్ చేయించారు

**వైఎస్సార్ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా నినాదాలు**

**చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా మానుకోటలో భారీ సంఘీబావ ర్యాలీ**

**మహబూబాబాద్ టౌన్, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుకు వెల్లువెత్తుతున్న ప్రజాధరణ చూసి ఓర్వలేక అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయించారని టిడిపి పార్లమెంట్ అధ్యక్షుడు కోండపల్లి రాంచందర్‌రావు విమర్శించారు. మంగళవారం టిడిపి ఆధ్వర్యంలో జరిగిన బైక్ ర్యాలీలో కమ్మ సామాజిక వర్గానికి నాయకులు, ఇతర సంఘాల నాయకులు మద్దతుగా ర్యాలీలో నల్లబ్యాడ్జీలతో నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక ముత్యాలమ్మ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి జిల్లాలో వివిధ మండలాల నుండి వచ్చిన నాయకులతో బైక్‌ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడిని జైలుకు పంపడాన్ని తీవ్రంగా కండిస్తున్నామన్నారు. తన రాజకీయ జీవితంలో మచ్చలేని నాయకునిగా 14సంవత్సరాలు ఏకదాటిగా ముఖ్యంత్రిగా కొనసాగాడన్నారు. రాజకీయ ఉద్దండునిగా దేశంలోనే పేరు తెచ్చుకున్నాడని కొనియాడారు. అలాంటి మహనేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో తిరిగి ముఖ్యమంత్రి అవుతాడని అనే భయంతో ముందస్తుగా అరెస్ట్ చేయించడం సిగ్గుమాలిన చర్య అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఇదంతా గమనిస్తున్నారని కొద్దిరోజుల్లో జైలు నుండి కడిగిన ముత్యం లాగా బయటకు వస్తాడని ధీమా వ్యక్తం చేశారు. అయితే చంద్రబాబు నాయుడిని రాజకీయంగా ఎదుర్కోలేక తప్పుడు కేసులు బనాయించి అధికారాన్ని అడ్డం పెట్టుకొని జైలుకు పంపించాడని మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ఆ రాష్ట్ర ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని జోస్యం చెప్పారు. జగన్ మోసపూరిత పనులను ప్రతిపక్ష నాయకుడైన చంద్రబాబునాయుడు లెవనెత్తుతూ విమర్శలు చేస్తుంటూ చూసి తట్టుకోలేక ఇలాంటి దుర్మార్గపు చర్యలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా ఆంధ్రప్రదేశ్ ప్రజలు కనివిప్పు తెచ్చుకొని రాక్షస పాలన నుండి విముక్తి పొందాలంటే రాబోయే ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు హక్కుతో అత్యధిక మెజార్టీతో తెదాపాను గెలిపించాలని ఆంధ్రప్రదేశ్ ప్రజలను కోరారు. ఈ ర్యాలీలో భూక్య సునితమంగిలాల్, కమ్మసంఘం నాయకులు లక్ష్మణ్‌రావు, వంకాయలపాటి రామారావు, లేనిన్, నామ సైదులు, నూతక్కి ప్రసాద్‌రావు, రాజేష్, పిట్టల రాము, బొమ్మ వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్‌రావు, రాంరెడ్డి, సుబ్బారావు, కట్ల వెంకన్న, చంద్రయ్య, వీరస్వామి, నాగేశ్వర్‌రావు, మల్లిఖార్జున్‌రావు, రాంప్రసాద్, రామారావు, ఉపేందర్, బాబూరావు, రామకృష్ణ, వివిధ మండల కమ్మసంఘం నాయకులు పాల్గొన్నారు.






## కేసుల విచారణలో చిత్తశుద్ధి ఉండాలి

**జిల్లా ఎస్పీ గౌస్ ఆలం**



**ములుగు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త :** కేసుల విచారణలో చిత్తశుద్ధితో ఉండాలని ములుగు జిల్లా ఎస్పీ గౌస్ ఆలం అన్నారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో మంగళవారం జరిగిన నెలవారీ నేర సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దరఖాస్తు ఇచ్చిన వెంటనే విచారణ చేపట్టాలని, ఆలస్యం చేస్తే కఠిన చర్యలు తీసుకోక తప్పదని ఆయన తెలిపారు. రాబోయే ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా తగిన శిక్షణ అవసరమని, ప్రతి ఒక్కరు దానికి అనుగుణంగా శ్రమించాలని ఆయన ఆదేశించారు. పోలీస్ విభాగంలో ప్రజలకు ఉత్తమమైన సేవలు అందించే దిశగా ప్రవేశపెట్టిన 5 ఎస్ ఫంక్షనల్ వర్టికల్స్ లో ములుగు జిల్లా సిబ్బంది యోగ్యమైన సేవలు అందించినందుకు గాను పస్రా ఎస్ఐ షేక్ మస్తాన్, మంగపేట ఎస్.ఐ రవి, కానిస్టేబుల్ సతీష్, డిసిఆర్‌బి కానిస్టేబుల్ ఫర్జానా, సల్మా, వలువురికి ఉత్తమ సర్వీసు ఎంట్రీతో పాటు రివార్డును జిల్లా ఎస్పీ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్‌పి ఆర్. సదానందం, డీఎస్‌పి రవీందర్, సిఐ లు రంజిత్ కుమార్, శంకర్, రాజు, ఎస్‌ఐలు తాజోద్దీన్, ఓంకార్ యాదవ్, కృష్ణ ప్రసాద్, వెంకటేశ్వర్లు, అశోక్ సిబ్బంది పాల్గొన్నారు.

## మావోయిస్టులకు సహకరిస్తే కఠిన చర్యలు తప్పవు..

**కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి**

**పిల్లలు విద్యతో మంచి ప్రయోజకులు అవుతారు..**

**కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు**

**దండేపల్లి గుత్తికోయలతో పోలీసుల కమ్యూనిటీ కాంటాక్ట్**



**మహముత్తారం, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త** మావోయిస్టులకు సహకరిస్తే కఠిన చర్యలు తప్పవని కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం మహముత్తారం మండలంలోని సింగారం గ్రామ పంచాయతీ పరిధిలోని దండేపల్లి గుత్తికోయ గుంపులో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా గుత్తికోయ ప్రజలతో కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి మాట్లాడారు. మావోయిస్టులకు ఎవరూ సహకరించ వద్దని, వారి సిద్ధాంతాలకు విధివిధానాలకు ప్రజాస్వామ్య దేశంలో తావు లేదన్నారు. అలాంటి వారికి సహకరిస్తే కఠిన చర్యలు తీసుకోబడుతాయని ప్రజలకు గుర్తు చేశారు. అదేవిధంగా కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు మాట్లాడారు. విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించి, పిల్లలను చదివిపిస్తే రేపు మంచి ప్రయోజకులై తల్లిదండ్రులకు ఉపయోగపడతా రన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఈకార్యక్రమంలో వారితో పాటు మహముత్తారం(అదవిముత్తారం) ఎస్ఐ సుధాకర్ దాసరి, స్పెషల్ పార్టీ బృందాలు పాల్గొన్నట్లు తెలిపారు.

## గణనాథుడికి ప్రత్యేక పూజలు

**ప్రభాతవార్త, ఖమ్మం- సెప్టెంబర్ 19:** గణపతి నవరాత్రి ఉత్సవాలు ముమ్మరంగా ప్రారంభమయ్యాయి. అన్ని విఘ్నాలు తొలగి పోయి ప్రజలందరూ ఆయురారోగ్యాలు సిరిసం పదలు కలగజేయాలని ఆకాంక్షిస్తూ గణనా థునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నగరంలోని పదవ డివిజన్ చైతన్యనగర్ రోడ్ నెంబర్ 7 చందమామ అపార్ట్‌మెంట్ లో మట్టి విగ్రహాన్ని ప్రతిష్టించి నవరాత్రి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. ప్రత్యేకంగా మండపాన్ని విద్యు దీపాలు మామిడి తోరణాలతో అలంక రించి వినాయకచవితి పర్వదినాన్ని అత్యంత భక్తి శ్రద్దలతో జరుపు కున్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్ట్ కక్ష్య సాధింపులో భాగమే

**అరెస్టులతో తెలుగు తమ్ముళ్ల భయపడే పరిస్థితిలో లేరు**

**టిడిపి రాష్ట్ర నాయకులు చిలువేరు రవిందర్**



**వరంగల్ సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:**
ఆంధ్రప్రదేశ్ వైసీపీ ప్రభుత్వం రాజకీయ కక్ష్య సాధింపులో భాగంగానే అక్రమ అరెస్ట్ చేసారని ఇలాంటి అరెస్టులకు తెలుగు తమ్యుళ్ల భయపడే పరిస్థితిలో లేరని టిడిపి రాష్ట్ర నాయకులు చిలువేరు రవిందర్ అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా మంగళవారం హనుమకొండ పోలీస్ హెడ్ క్వార్టర్ దగ్గర టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు, బాలకృష్ణ అభిమాన సంఘాలతో కలిసి ఎన్‌టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నిరసన దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న రోజుల్లో ఒక హైటెక్ సిటీ, ఒక సైబర్ సిటీ, ఒక సాఫ్ట్‌వేర్ రంగాన్ని తెలుగు ప్రజలకు పరిచయం చేసిన మొట్టమొదటి నాయకుడని అన్నారు. సాఫ్ట్‌వేర్ రంగాన్ని తీసుకువచ్చి సామాన్యులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన గొప్ప నాయకుడని కావాలనే అప్పుడు కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం స్పందించలేదని ప్రభుత్వం తీరు కొండను తవ్వి ఎలుకను పట్టిని చంధంగా ఉందని, జగన్మోహన్ రెడ్డి ఆర్థిక నేరస్తుడిగా ముద్రపడి సాక్షాదారాతో దొరికిపోయి 16 మాసాలు జైల్లో ఉన్న వ్యక్తి ఇవాళ మచ్చలేని మా నాయకుడిని దొంగ అనే ముద్ర వేయడం ఎంతవరకు సమంజసమని అన్నారు. ఈ కార్యక్రమంలో జి.ఎల్ శ్రీధర్, నల్లకుంట రవి, నాగవల్లి, శిరబోయిన రాజు, బాబా ఖాదర్ అలీ, జనార్దన్ రావు, పిట్టల శ్రీనివాస్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పరకాల ఎమ్మెల్యేపై తిరుగుబాటు మొదలైంది

**గ్రామాల ప్రజలను ముంచిన ఘనత ఎమ్మెల్యే**

**మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి**

**అక్రమాలకు పాల్పడి కోట్లకు పడగలెత్తిన ఎమ్మెల్యే**

**బిజెపి నాయకులు డాక్టర్ కాళి ప్రసాద్**

**మామూనూర్ సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:**
పరకాల నిమోజకవర్గంలో ఎమ్మెల్యే చల్లా ధర్మరెడ్డిపై తిరుగుబాటు మొదలైందని మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, బిజెపి నాయకులు డాక్టర్ కాళి ప్రసాద్ అన్నారు. మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా మంగళవారం బొల్లికుంట 17వ డివిజన్ అధ్యక్షుడు నవీన్ యాదవ్ ఆధ్వర్యంలో శివ కేశవ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి గ్రామంలోని ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరికి కలిసి బిజెపి చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం దొంతి సుదర్శన్ రెడ్డి రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి తన అనుచరులతో కలిసి మొలుగూరి భిక్షపతి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పరకాలకు పట్టిన శని ఎమ్మెల్యే శనిలా తయారయ్యాడని నియోజకవర్గంలో ప్రభుత్వ మెడికల్ కాలేజ్, ఇంజనీరిగ్ కాలేజ్ లాంటివి లేవని ఏమైనా తన కాంట్రాక్టు పనుల కోసం రోడ్డు, భవనాలు తప్ప ఏమీ చేయలేదని అన్నారు. ప్రజలకు కాంట్రాక్టర్ ధర్మారెడ్డి గానే తెలుసని ఎమ్మెల్యేగా ఎవరికి తెలియదని టెక్స్‌టైల్ పార్క్ పేరు చెప్పి 9 లక్షలకు ఎకరం కొని, ఇప్పుడు పార్కుకు ఒక కోటి రూపాయలకు అమ్ముతున్న ఘనత మన ఎమ్మెల్యేకే చెందుతుందని అన్నారు. పార్కు నిర్మిస్తే నియోజకవర్గ ప్రజలకు ఉద్యోగాలు వస్తాయని ఆశ చూపి ఇప్పటివరకు ఎవరికైనా ఉద్యోగాలు ఇచ్చాడా అని ప్రశ్నించారు. తెలంగాణ



ప్రభుత్వం 80 ఏ జీవో ప్రకారం రాష్ట్రంలో రియల్ ఎస్టేల్ వ్యాపారం చేసేందుకు సిద్ధమైందని, రాబోయే ఎన్నికలలో బిజెపి ప్రభుత్వం రాకుంటే బిఆర్ఎస్ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసి మన ఆస్తులను గుంజుకొని, ప్రజలను రోడ్డుపైన వేస్తుందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రధాని నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలతో మన రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం వస్తుందని, వరకాల నియోజకవర్గంలో గెలిచేది బిజెపి జెండా అని అన్నారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్రం ఇంచార్జ్ తుమ్మ సమ్మిరెడ్డి, 228 బూత్ అధ్యక్షుడు దొంతి మురళీధర్ రెడ్డి 229 బూత్ అధ్యక్షుడు బిజ్జం విజయ్, 230 బూత్ అధ్యక్షులు మెట్టు రాజిరెడ్డి, 231 బూత్ అధ్యక్షులు కీర్తి రాజు, డివిజన్ ప్రధాన కార్యదర్శి వంగాల సత్యనారాయణ రెడ్డి, కిసాన్ మైర్యా అధ్యక్షుడు అనుముల శ్రీనివాసరెడ్డి, 17 డివిజన్ ఇంచార్జ్ గోదాసి చిన్న, యువ మోర్చా అధ్యక్షులు రాము, పగడాల రాజ్‌కుమార్, రాధారపు శివకుమార్, గిరిధర్, సాయిలు, దింతి వీరారెడ్డి, తుమ్మ సమ్మిరెడ్డి, బొజ్జం కుమార స్వామి, కీర్తి రాజు, దున్నపోతుల యుగెంధర్, 15వ డివిజన్ అధ్యక్షులు బిల్లా రమేశ్, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారత వనితకు ప్రధానమంత్రి గౌరవ స్థానం

**మహిళా బిల్లు ఆమోదం తెలిపిన కేంద్ర ప్రభుత్వం**

**మహిళలపట్ల రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి ప్రకటించాలి**

**వరంగల్ తూర్పులో నరేంద్ర మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం**

**వరంగల్ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు బండారి కళ్యాణి**



**వరంగల్ సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:**
భారత దేశం మహిళా లోకానికి రాజకీయ గౌరవ స్థానం కల్పిస్తూ మహిళా బిల్లును ఆమోదింప చేసిన దేశ ప్రధానికి భారతీయ వనితలు పట్టం కట్టాల్సి న సమయం ఆసన్నమైందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు అన్నారు. మంగళవారం వరంగల్ జిల్లా బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు బండారి కళ్యాణి అధ్యక్షతన పార్లమెంట్ లో మహిళా బిల్లు ప్రవేశపెట్టిన నరేంద్ర మోదీ చిత్ర పటానికి వరంగల్ తూర్పు బిజెపి మహిళలతో పాలాభిషేఖం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుసుమ సతీష్ బాబు ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ ఏడు దశబ్దాల రాజకీయ చరిత్రలో యే ప్రభుత్వం చేయలేని మహిళా బిల్లును బిజెపి అమలు చేసిందని అన్నారు. దేశంలోని రాష్ట్ర ప్రభుత్వాలు తమ రాజకీయ లబ్ధికోసం ఓట్ల రాజకీయం కోసం మాత్రమే వాడుకున్నారని ఒక్క బిజెపి ప్రభుత్వం మాత్రమే మహిళలకు రాజకీయ సుస్థిర స్థానాన్ని కల్పించిందని అన్నారు. మహిళలు రాజకీయంగా ఎదిగినప్పుడే ఇంటి నుండి మొదలు దేశం వరకు అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఇప్పటికైనా కుల రాజకీయాలు మత రాజకీయాలు కుటుంభ రాజకీయాలు చేసే పార్టీలను బొంద పెట్టి బిజెపిని రాష్ట్రాల్లో కేంద్రంలో గెలిపించాలని ఆ బాధ్యత ప్రతీ భారతీయ మహిళా తమ తమ భుజాలపై వేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సింగారపు సుజాత, కార్యదర్శి బండి సుజాత, నాయకురాళ్లు టేకుమట్ల రేణుఖ, మార్త ఉష, వరంగల్ తూర్పు నాయకులు డా. వన్నాల వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, తూర్పు కన్వీనర్ పొట్టి శ్రీనివాస్ గుప్తా, ఉపాధ్యక్షులు ఎరుకల రఘునరెడ్డి, కార్యదర్శి ముండ్రాంతి వెంకటేశ్వర్లు, భైరీ శ్యాం సుందర్, ఐటీ సోషల్ మీడియా కన్వీనర్ ఆడెపు వేంకటేష్, కొత్త రాజేష్, భైరీ ముదళీకృష్ణ, మాదాసు రాజు, ముత్తినేని శ్రీనివాన్, పథాధికారులు, డివిజన్ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు మహిళలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




## ఓరుగల్లు నగరంలో కొలువైన గణపయ్యలు

**వివిధ రూపాల్లో కనువిందు**

**సుందరంగా మండపాలు ముస్తాబు**







**పోచమ్మమైదాన్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త**
గ్రేటర్ వరంగల్ మహానగరంలో సోమవారం వినాయక చవితి సందర్భంగా గణపయ్యలు కొలువు దీరారు. వివిధ రూపాల్లో కనువిందు చేయగా, మండపాలను నిర్వాహకులు సుందరంగా ముస్తాబు చేసి అలరించారు. మొదటి రోజు నిర్వాహకుల కోలాహం, డిజే చప్పులతో గణపతులు ఊరేగింపుగా మండపాలు చేరుకుని ప్రత్యేక పూజలు అందుకున్నారు. నగరంలో వివిధ డివిజన్లలో ఏర్పాటు చేసిన మండపాలను భారీ సెట్టింగ్, వివిధ రకాల లైటింగ్‌లతో సుందరంగా తీర్చి దిద్దారు. శివనగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో ఏర్పాటు చేసిన మండపంలో కొలువైన గణపతికి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించారు. 28వ డివిజన్‌లోని సువర్ణ కాంప్లెక్స్ సెల్యులర్‌లో స్థానిక కార్పొరేటర్ గందె కల్పన నవీన్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించారు దేశాయిపేటలో వర్తక సంఘం శాశ్వత అధ్యక్షుడు అడెపు రవీందర్ ఆధ్వర్యంలో అన్నదానంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. అలాగే కొత్తవాడలో అంజనేయ స్వామి ఆలయంలో బాల గణేష్ ఉత్సవ మండలి ఆధ్వర్యంలో మాజీ కార్పొరేటర్ యెలుగం శ్రీనివాస్ ప్రత్యేక పూజలు చేసి అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కంభం పాటి కూమారస్వామి, యెలుగం వెంకటమల్లు, చిన్న వీరస్వామి, సదానందం, మాటేటి రాములు, రవీందర్, పులి శ్రీనివాస్, భక్తమండలి యూత్ పాల్గొన్నారు. నగరంలోని అనేక ప్రాంతాల్లో గణపతి నవరాత్రి ఉత్సవాలను డివిజన్ల వారీగా ఉత్సవ కమిటీలు, మండప నిర్వాహకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు.

## కేసీఆర్ పేరుతో సమగ్ర శిక్షా ఉద్యోగుల మానవహారం

**ములుగు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త :**
ములుగు జిల్లాలో జరుగుతున్న సమగ్ర శిక్షా ఉద్యోగుల రిలే నిరాహార దీక్షలు 16వ రోజుకు చేరుకుతుంది. వినూత్న రీతిలో సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కేసిఆర్ పేరుతో మానవహారం ఏరాటు చేసి నిరసన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమం ములుగు జిల్లా అధ్యక్షులు చల్లా భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సోమిడి కరుణాకర్, కోశాధికారి కుమార్ పాడియా, సభ్యులు రమేష్, చిరంజీవి, లక్కి రవి, నర్సింగ్, శ్రీధర్ నాయక్, దేవెందర్, వెంకటేశ్వర్లు, విజయ్ కుమార్, బిక్షపతి, అనిత, రాజేశ్వరి, కళ్యాణి, దేవి, యశోద, ఆదిలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



# జనగామ వార్త

## జిల్లాలో మండపాల్లో కొలువుదీరిన గణపయ్య

జనగామ, సెప్టెంబరు 19 (ప్రభాతవార్త :



జనగామ జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలు, గ్రామాలు, పట్టణాలు, వీధి వీధిన ప్రజలు, యువకులు మండపాలు ఏర్పాటు చేసిన వాటిని విద్యుద్దీపాలంకరణలతో అలంకరించి వాటిల్లో బొజ్జగణపయ్యలను కొలువుదీర్చారు. ఈసందర్భంగా సోమవారం బొజ్జగణపయ్యకు ప్రత్యేకపూజలు, ధూప దీప నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. గణపయ్య నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా యువకులు ఉత్సాహంగా మండపాలలో ప్రతీరోజు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తుండడంతోపాటు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

**– పాలకుర్తి:** గణపతి నవరాత్రిఉత్సవాలను పురస్కరించుకుని మండలంలోని అన్ని గ్రామాలలో గణనాథులు సోమవారం కొలువుదీరారు. గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వినాయక మండపాలను గణపతి ఉత్సవాల కమిటీ సభ్యులు విద్యుద్దీపాలతో అలంకరించారు. మండలకేంద్రంలోని గుడివాడ చౌరస్తా, గౌడ కాలనీ, శాంతినగర్, పోచమ్మ బజార్, గ్రామపంచాయతీ, రాజీవ్‌చౌరస్తాలో గణనాథులు కొలువుతీరారు. భక్తులు పూజలు, భజనలతో స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

**–రఘునాథపల్లి:** గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం మట్టిగణపతిలను గ్రామప్రజలకు అందించడం జరిగిందని స్థానిక సర్పంచ్ పోకల శివకుమార్ గుప్తా తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రసాయనాలతో తయారుచేసిన గణపతులను పూజించవదనదని, మట్టిగణపతులతో గణపయ్యను పూజించి పర్యావరణ కాలుష్యం కాకుండా చూడాలని తెలిపారు.

## సజావుగా సర్వసభ్య సమావేశం

దేవరుప్పుల, సెప్టెంబరు 19 ప్రభాతవార్త :

దేవరుప్పుల మండల స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశంలో ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేశం అధ్యక్షతన ఎంపీడీవో తాటి సురేష్‌కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. మండలంలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులపై చర్చించారు. ముందుగా వివిధ శాఖల పనితీరుపై సమావేశంలో చర్చించారు. ఎంపీపీ సావిత్రి మల్లేశం మాట్లాడుతూ మండలంలోని ప్రజాప్రతినిధులు అన్నిశాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ మండల అభివృద్ధికి పాటుపడాలని కోరారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడానికి జరిగే ఈ సమావేశానికి అధికారులు గైర్హాజరు కావడం తగదన్నారు. పలు శాఖల అధికారులు వారి పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఈ సమావేశంలో వివరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పల్లా భార్గవి సుందర్‌రాంరెడ్డి, వైస్ ఎంపీపీ కత్తుల విజయ్‌కుమార్‌రెడ్డి, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

జనగామ టౌన్, సెప్టెంబరు 19 ప్రభాతవార్త :

ఆరు డిక్లరేషన్‌లతో రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తుందని, ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే తత్వం సోనియా గాంధీ అని అఖిల నేషనల్ సోషల్, డిజిటల్ ప్లాట్‌ఫారమ్ చైర్మన్ సుప్రియ శ్రీ నటే అన్నారు. జనగామ జిల్లా కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సోమవారం ఏర్పాటు చేసిన పత్రికా సమావేశానికి నేషనల్ సోషల్, డిజిటల్ ప్లాట్‌ఫారమ్ చైర్మన్ సుప్రియ శ్రీ నటే, సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ నవీన్‌పెట్టం పాల్గొని మాట్లాడుతూ సోనియాగాంధీ తన పుట్టినరోజు కానుకగా ఎంతోమంది అమరుల త్యాగానికి గుర్తుగా ఇచ్చిన మాటకు కట్టుబడి తెలంగాణ రాష్ట్రం ప్రకటించారని, అదేవిధంగా నేడు రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందిన తరువాత రాష్ట్రంలో అమలు చేయబోయే ఆరు డిక్లరేషన్‌లను ప్రకటించడం జరిగిందన్నారు. ఆరు హామీలలో మహాలక్ష్మి పథకం కింద తెలంగాణలోని మహిళలకునెలకు రూ.2500 చొప్పున ఇస్తారని, ఆర్‌టీసీలో



మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చునని, గృహజ్యోతి పథకం కింద ఇంటికినెలకు 200యూనిట్ల విద్యుత్‌ను ఉచితంగా అందిస్తారని, రాష్ట్రంలోని పేద మహిళలకు రూ.500లకే గ్యాస్ సిలిండర్ ఇస్తారని, రైతుభరోసా పథకం కింద ఎకరాకు రూ.15వేలు ఇస్తారని, కౌలు రైతుకు కూడా అంతే ఇస్తారని, ఇందిరమ్మ ఇంటిపథకం కింద గృహనిర్మాణానికి రూ.5లక్షలు చెల్లిస్తారని, యువ వికాసం పథకం కింద విద్యార్థులకు రూ.5లక్షలతో విద్యాభరోసా కార్డులు అందచేస్తారని, చేయూత పెన్షన్ పథకం కింద వృద్దులకు అందరికినెలకు రూ.4వేలు అందచేస్తారని తెలిపారు. అనంతరం పట్టణంలోని వీవర్స్ కాలనీ 11వార్డు 12వార్డు కాంగ్రెస్ పార్టీ కాంటెస్ట్ అభ్యర్థులు శ్రీరామ్ శ్రీనివాస్, బొంతపల్లినా గరాజుతో కలిసి ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ విజయభేరి సభలో సోనియాగాంధీ ప్రకటించిన డిక్లరేషన్ల హామీల కరపత్రాలను ప్రజలకు అందిస్తూ వివరించారు. కర్ణాటక ఎన్నికల ముందు ఆ రాష్ట్రానికి ఐదు హామీలు ప్రకటించి గెలుపొందిన కాంగ్రెస్‌పార్టీ అక్కడ అమలుచేసిందని, తెలంగాణకు ఇప్పుడు ఆరు హామీలు ప్రకటించిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే హామీలను వెంటనే అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వేమళ్లసత్యనారాయణరెడ్డి, కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి, కంచరాములు, ఆలేటి సిద్దిరాములు, బనుక శివరాజ్‌యాదవ్, జిల్లెల్ల సిద్దారెడ్డి, దాసరి క్రాంతి, ఎంపీటీసీ మహేందర్, దూడల సిద్దయ్య, రామ్‌దయాకర్‌రెడ్డి, పిట్టల సత్యం, సక్కుబాయి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సమక్షంలో చేరిన ఎంసీ తండా యూత్‌సభ్యులు

కొడకండ్ల, సెప్టెంబరు 19 ప్రభాతవార్త :



మండలంలోని ఎంసీ తండాకు చెందిన యూత్‌సభ్యులు మంగళవారం రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌పార్టీలో చేరారు. పార్టీలో చేరిన యూత్‌సభ్యులు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తాము మంత్రి ఎర్రబెల్లి విజయానికి కృషిచేస్తామని, నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి చేశారని, ఇందుకు కృతజ్ఞతగా తాము మంత్రి వెంట ఉంటామన్నారు. ఈసందర్భంగా మంత్రి వారికి పార్టీకండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ జీసీసీ చైర్మన్ గాంధీనాయక్, ఎంసీతండా సర్పంచ్ నాయకులు పాల్గొన్నారు.

## అంగన్వాడి పోషణ మాసం

తరిగొప్పుల, సెప్టెంబరు 19 ప్రభాతవార్త :



మండలపరిధిలోని అబ్దుల్‌నాగారం, నర్సాపూర్ గ్రామాలలో పోషణ మాసాన్ని అంగన్వాడీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. అబ్దుల్‌నాగారం గ్రామ సర్పంచ్ అర్జుల రమాసంపత్‌రెడ్డి పాల్గొని అంగన్‌వాడీ పోషణ మాసంలో భాగంగా మాట్లాడుతూ గర్భిణీలకు, బాలింతలకు, పిల్లలకు తల్లులకు, ఎలాంటి ఆకుకూరలలో, కూరగాయలలో పోషకాలు లభిస్తాయో అలాంటి ఆహారాన్ని తీసుకుని ఆరోగ్యవంతంగా ఉండాలని వివరించారు. అంగన్‌వాడీ కేంద్రంలో లభించే బాలామృతం, పాలు, గుడ్లు, మొదలగునవి తప్పకుండా వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ భాషబోయిన రాజు, కార్యదర్శి భూక్య లింగం, పల్లెదవాఖాన డాక్టర్ శ్రీవాణి, అంగన్వాడి టీచర్లు రేణుక, మంజుల, సుజాత, బాలమణి, వనిత, సందీప్, ఆశావర్కర్లు, ఆయాలు బాలింతలు పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మికులకు సేఫ్టీ మోకులు, బైక్‌లు ఇవ్వాలని డిమాండ్


లింగాలఘణపురం/ జఫర్‌గఢ్, సెప్టెంబరు 19 ప్రభాతవార్త :



కల్లుగీత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుచేయాలని కోరుతూ ఈనెల 22న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కువద్ద జరిగే మహాధర్నాకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను కల్లుగీత కార్మికసంఘం రాష్ట్ర అధ్యక్షులు బాల్నె వెంకటమల్లయ్య లింగాలఘణపురం మండలం నవాబుపేట గ్రామచౌరస్తాలో మల్కాపురం వెంకన్న తీగల రాజు, జఫర్‌గడ్ మండలకేంద్రంలోని చౌరస్తా వద్ద మండల అధ్యక్షులు గడ్డంరాజు అధ్యక్షతన జిల్లా అధ్యక్షులు కుర్ర ఉప్పలయ్య పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈసందర్భంగా వెంకటమల్లయ్య మాట్లాడుతూ గీతవృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తు ప్రమాదాలకు గురై చనిపోతు గాయాల పాలవుతున్నారని, ప్రమాద నివారణ చర్యలకు సేఫ్టీ మోకులు, సభ్యులందరికి ద్విచక్రవాహనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ఈనెల 22న హైదరాబాద్‌లోని ఇందిరపార్కు వద్ద నిర్వహించే మహాధర్నాకు అధికసంఖ్యలో గీతకార్మికులు హాజరై జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు వడ్లకొండ వెంకటేశ్, బస్వగాని మహేందర్, సర్పంచ్ బూడిద జయ, రాజయ్య, తీగల సిద్దిగౌడ్, బైరు కుమారస్వామి, గడ్డమీది శ్రీనివాస్, బూడిద నర్సయ్య, అంజయ్య, రంగువెంకన్న, కళ్యాణ్, జాంగీర్ పాల్గొన్నారు. జఫర్‌గడ్‌లో కమిటీ సబ్యులు కనకటి రాజయ్య, నాయిని యాదగిరి, రఘురాములు, మెరుగు నరసింహులు, తాళ్లపల్లి మహేందర్, సతీష్, సురేష్; నాగరాజు, యాకాంతం, విశాల్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం అందచేత

బచ్చన్నపేట, సెప్టెంబరు 19 ప్రభాతవార్త :



మండలకేంద్రంలో ఇటీవల మరణించిన దళిత కుటుంబానికిచెందిన కొల్లూరు యాదగిరి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జంగిటి విద్యానాథ్ మంగళవారం పరామర్శించి వారికి 50కిలోల బియ్యం అందచేశారు. కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ అల్వాల రాధ ఎల్లయ్య, వార్డుసభ్యులు దిడ్డిగ రమేష్, నాయకులు మినలాపురం సిద్దులు, కంటెం కరుణాకర్, కొల్లూరి రవి, గంధమల్ల జంపయ్య పాల్గొన్నారు.

# పల్లా రాజేశ్వర్‌రెడ్డిపై అవాస్తవ ఆరోపణలు మానండి



తరిగొప్పుల, సెప్టెంబరు 19 (ప్రభాతవార్త : వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కేసిరెడ్డి ఉపేందర్‌రెడ్డి పార్టీలు మారితే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి సంబంధం ఏమిటని బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి చిలువేరు లింగం అన్నారు. మండలకేంద్రంలో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పల్లారాజేశ్వర్‌రెడ్డిపై కొందరు సొంతపార్టీ నాయకులు అవాస్తవ ఆరోపణలు చూస్తుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. ఉద్యమకాలం నుంచి ఉన్న నాయకులను కాదని కనీసం ముఖపరిచయం లేని కేసిరెడ్డి ఉపేందర్‌రెడ్డిని పాక్స్ చైర్మన్ చేసింది ఎవరని ప్రశ్నించారు. అంతేగాక వాస్తవాలను తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందని, పేమెంట్‌సీట్ల లాగా ఉపేందర్‌రెడ్డిని పార్టీలోకి తీసుకొచ్చి చైర్మన్ పదవి కట్టబెట్టి నేడు పార్టీ మారిన తరువాత మాకు సంబంధం లేదని ప్రగల్భాలు పలికే నాయకులు ఈరోజు ఎందుకు ప్రశ్నించడం లేదని ఆగ్రహం వ్యకనంచేశారు. ఏడు కేసిరెడ్డి ఉపేందర్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌పార్టీలో చేరిన తరువాత మసిపూసి మారేడు కాయ చేయు చందంగా దీని వెనుకాల పల్లా హస్తం ఉందనడం ఎంతవరకు సమంజసం అనేది వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. సొంతపార్టీనుంచి వేరే పార్టీకి సాగనంపే అవసరం పల్లాకు లేదని, ఇకనైనా ఇతరులపై బురదచల్లే ప్రయత్నాలు మానుకొని పార్టీ అధిష్ఠాన నిర్ణయానికి అందరు కలిసికట్టుగా పనిచేయాలని హితవుపలికారు. కార్యక్రమంలో సర్పంచ్ దామెర ప్రభుదాస్, ముక్కెర బుచ్చిరాజు, అంకం శ్రీనివాస్, తాళ్లపల్లిర ఆజేశ్వర్, ఎడెల్లి శ్రీనివాస్‌రెడ్డి, బానోతురవి, భూస యాదగిరి, పాండ్యాలరాజు, బీమ, నాగరాజు, జైపాల్, నర్సింహులు పాల్గొన్నారు.

## ఎస్సీవర్గీకరణ బిల్లుప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీఆధ్వర్యంలో రాస్తారోకో

**- బీఆర్ఎస్ నాయకులు ఓట్లకోసం మాదిగల ఇళ్లకు రావద్దు**

స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 19 (ప్రభాతవార్త :



పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్‌చేస్తూ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ఆధ్వర్యంలో డివిజన్‌కేంద్రంలోని బస్టాండ్ వద్ద జాతీయ రహదారిపై మంగళవారం రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా ఇన్‌చార్జి మడిపల్లి శ్యామ్ మాట్లాడుతూ రెండురోజులపాటు హైదరాబాద్‌లో ఉన్న అమిత్‌షా ఎస్సీ వర్గీకరణ మీద మాట్లాడకుండా వెళ్లిపోవడం మాదిగల మనసును తీవ్రంగా గాయపరిచిందన్నారు. ఎస్సీ వర్గీకరణను నిర్లక్ష్యం చేయడం జరిగితే బీజేపీ మీద మాదిగలు రాజకీయ తిరుగుబాటు చేస్తారని హెచ్చరించారు. పార్లమెంట్‌లో మహిళ, బీసీ రిజర్వేషన్ బిల్లుల మీద మాట్లాడాలని, ఎంపీల చేత మాట్లాడిస్తున్న కేసీఆర్ ఎస్సీ వర్గీకరణను విస్మరించి మాదిగలకు ద్రోహం చేశాడని మండిపడనాడరు. మాదిగలకు ద్రోహంచేసిన బీఆర్ఎస్ నాయకులు ఓట్లకోసం తమ ఇళ్లకు రావద్దని హెచ్చరించారు. ఎస్సీ వరీనగరణ కోసం 20న ఢిల్లీలో మహాధర్న జరుగుతుందని నేటినుంచి 22వరకు తెలుగు రాష్ట్రాల్లో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి గాదె శ్రీధర్, జిల్లా అధ్యక్షులు పైసా రాజశేఖర్, ఉపాధ్యక్షులు గుర్రం అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల మహేష్, రవీందర్, జేరిపోతుల సుధాకర్, నలిమెల నాగరాజు, చాడ ఏలియా, గోవిందు ఇసాక్, గుర్రం నవీన్ పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయికి ఎంపికైన మోడల్‌స్కూల్ ఇంటర్ విద్యార్థిని స్పందన

స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 19 (ప్రభాతవార్త :



ఇటీవల జనగామ జిల్లాకేంద్రంలో జరిగిన ఖేలో ఇండియా ఉమెన్స్ అథ్లెటిక్స్ పోటీలలో డివిజన్ కేంద్రంలోని మోడల్‌స్కూల్‌లో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న డి.స్పందన అనే విద్యార్థిని రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైంది. ఈనెల 21న జరిగే రాష్ట్రస్థాయి ఖేలో ఇండియా పోటీలలో స్పందన పాల్గొననుంది. ఈసందర్భంగా మంగళవారం ప్రిన్సిపాల్ కె.శ్రీకాంత్, పీడీ సిహెచ్ అశోక్, ఉపాధ్యాయ బృందం స్పందనను అభినందించారు.

## రాష్ట్రాన్ని ఇచ్చింది సోనియమ్మ.. ఫలాలు కేసీఆర్ కుటుంబానికి

స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 19 (ప్రభాతవార్త :

రాష్ట్రాన్ని ఇచ్చింది సోనియమ్మ అయితే దాని ఫలాలు కేసీఆర్ కుటుంబం అనుభవిస్తుందని ఏఐసీసీ సభ్యులు సీడబ్ల్యూసీ శాశ్వత ఆహ్వానితులు గిరీష్ చోడన్‌కార్ ఐసీసీ సభ్యులు బసీద్ అన్నారు. ఈనెల 17న జరిగిన కాంగ్రెస్ సభలోసోనియాగాంధీ తెలంగాణ లో ప్రవేశపెట్టిన ఆరు హామీలను గ్రామగ్రామాన గడపగడపకు తెలియచేసే కార్యక్రమంలో భాగంగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర అధ్యక్షతన సోమవారం మండలంలోని సముద్రాల గ్రామంలో చేపట్టిన కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. రైతులకు కేంద్రం నుంచి వచ్చే డబ్బును కేసీఆర్ తింటున్నాడని, సోనియమ్మ మాట ఇచ్చిన మాట తప్పక నిలుపుకుంటుందని, ఆరు వాగ్దానాలను అమలు చేస్తుందని వారుపేర్కొన్నారు. అనంతరం ఇందిర మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు హామీలలో మహాలక్ష్మీ పథకం కింద తెలంగాణలోని మహిళలకునెలకు రూ.2500 చొప్పున ఇస్తారని, ఆర్టీసీలో మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చునని, గృహజ్యోతి పథకం కింద ఇంటికినెలకు 200యూనిట్ల విద్యుత్‌ను ఉచితంగా అందిస్తారని, రాష్ట్రంలోని పేద మహిళలకు రూ.500లకే గ్యాస్ సిలిండర్ ఇస్తారని, రైతుభరోసా పథకం కింద ఎకరాకు రూ.15వేలు ఇస్తారని, కౌలు రైతుకు కూడా అంతే ఇస్తారని, ఇందిరమ్మ ఇంటిపథకం కింద గృహనిర్మాణానికి రూ.5లక్షలు చెల్లిస్తారని, యువ వికాసం పథకం కింద విద్యార్థులకు రూ.5లక్షలతో విద్యాభరోసా కార్డులు అందచేస్తారని, చేయూత పెన్షన్ పథకం కింద వృద్ధులకు అందరికినెలకు రూ.4వేలు అందచేస్తారని తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షులు జగదీష్‌రెడ్డి, చింత ఎల్లయ్య, గుండె విమలనర్సయ్య, మోదంపల్లి అనూష, ఇనుగాల లలిత వెంకటేశ్వర్‌రెడినద, జులుకుంట్ల శిరీష్‌రెడ్డి, నాగయ్య, వెంకటయ్య, చింత జ్యోత్స్న, దిలీప్‌రెడ్డి, రడపాక రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు యాంటీ హ్యూమన్ రాకింగ్‌పై అవగాహన సదస్సు

గణపురం, సెప్టెంబర్ 19, (ప్రభాతవార్త

మండలంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు యాంటీ హ్యూమన్ రాకింగ్‌పై అవగాహన దస్సును భూపాలపల్లి హెచ్‌టీయు ఇంచార్జ్ పులి వెంకట్ ఆదేశానుసారం అవగాహన సదస్సును నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థులకు లైంగిక దాడులు బాల కార్మిక మానవ అక్రమ రవాణా గంజాయి నివారణ మహిళలపై జరిగే దాడులపై వివిధ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు భరత్ కుమార్, ఏహెచ్‌టీయు హెడ్ కానిస్టేబుల్ మారేపల్లి ప్రభాకర్, కానిస్టేబుల్ ప్రవీణ్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి వార్త



## కొండా లక్ష్మణ్‌బాపూజీ విగ్రహ కమిటీ అధ్యక్షులుగా డా.మేడారపు సుధాకర్

పాలకుర్తి, సెప్టెంబరు 19 (ప్రభాతవార్త :

స్వాతంత్ర సమరయోధుడు తెలంగాణ పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని మండలకేంద్రంలో ఏర్పాటు చేసేందుకు మంగళవారం మండలకేంద్రంలోని పద్మశాలి పట్టణ అధ్యక్షుడు చిలకమారి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో బాపూజీ విగ్రహ కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా పెనుగొండ వెంకటేశ్వర్లు, అధ్యక్షుడిగా డాక్టర్ మేడారపు సుధాకర్, ఉపాధ్యక్షులుగా చిదురాల ధనుంజయ, బిర్రు సోమేశ్వర్, శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా సోమేశ్వర్, కార్యదర్శులుగా రాపోలు రాంబాబు, సత్యనారాయణ, బైరుభార్గవ్, కోశాధికారిగా కామారపు సత్యం, కార్యవర్గ సభ్యులుగా సోమేశ్వర్, చిలుకమారి శ్రీధర్, కూరపాటి శ్రీకాంత్, ఉప్పలయ్య, ఎనగందుల శ్రీనివాస్, గట్టయ్య, శివ, చిదురాల దేవేందర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో ఆర్థికసాయం

కొడకండ్ల, సెప్టెంబరు 19 (ప్రభాతవార్త :



మండలకేంద్రంలోని 2002-03 టెన్త్ బ్యాచ్‌కు చెందిన మిత్రులు కలిసి ఏర్పాటు చేసుకున్న బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ స్వచ్ఛందసంస్థ ఆధ్వర్యంలో మంగళవారం తమతో కలిసి చదువుకున్న మిత్రుడు అంబదాస్ తండ్రి సత్తయ్య కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరగా సొసైటీ అధ్యక్షులు పెద్దపూడి ప్రసన్నకుమార్ వెంటనే గ్రూప్‌లో తెలియచేయగా మిత్రులు అందరు స్పందించి రూ.20,100లను మిత్రుడికి అందచేశారు. కార్యక్రమంలో చెరుకు సంధ్య, గొడుకు శ్రీను, మమతారాణి, పసునూరి అరుణ్, గోపో, షేక్ అక్బర్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గుడివంశీధర్‌రెడ్డికి వినాయకచవితి శుభాకాంక్షలు తెలిపిన ముస్లింసోదరులు

లింగాలఘణపురం, సెప్టెంబరు 19 (ప్రభాతవార్త :

లింగాలఘణపురం మండలానికి చెందిన జడ్పీటీసీ, బీఆర్ఎస్‌రాష్ట్ర యువనాయకులు గుడివంశీధర్‌రెడ్డిని మండలానికి చెందిన ముస్లిం సోదరులు హైదరాబాద్‌లోని తన వ్యక్తిగత కార్యాలయంలో మర్యాద పూర్వకంగా మంగళవారం కలిసారు. ఈసందర్భంగా మతసామరస్యాలకు ప్రతీకగా మట్టిగణపతిని అందచేసి వినాయక చవితి శుభాకాంక్షలు తెలియచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు మహ్మద్ అజం, ఎండి.ఇమ్రాన్, ఎండి.రియాజ్, ఎండి.అక్బర్ ఉన్నారు.

## గణేష్ ఉత్సవాల్లో పాల్గొన్న గుట్టచైర్మన్

చిల్పూర్, సెప్టెంబరు 19 (ప్రభాతవార్త :

మండలంలోని వల్లగుట్ట గ్రామంలో శివాలయం, హనుమాన్ దేవాలయాలలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో మొదటిరోజున బుగులు వెంకటేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేషుడుని దర్శించుకుని ప్రత్యేకపూజలు చేశారు. కార్యక్రమంలో రత్నాకర్‌రెడ్డి, వేల్పుల గట్టయ్య, బత్తిని శ్రీను, చల్లారపు శ్యాంసుందర్‌రెడ్డి, భగవాన్‌రెడ్డి, కొంతం రవీందర్, మర్రి శ్రీధర్, చొక్కయ్య, శిరి లింగయ్య, సాంబరాజు తూర్పు కొంతం రవిందర్, చంద్రమౌళి, సంపత్‌రాజ్, తిరుపతి, ఉమాపతి, సోమయ్య, అశోక్‌పాల్ పాల్గొన్నారు.

## జయశంకర్ వార్త



భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# కార్మిక వ్యతిరేక చర్యలను ఉపసంహరించుకోవాలి

### మూడు రోజుల సమ్మెకు సిద్ధం కావాలి

కోల్‌బెల్ట్, సెప్టెంబర్19, (ప్రభాతవార్త)

కార్మిక వ్యతిరేక చర్యలను అధికారుల సంఘం వెంటనే ఉపసంహరించుకోవాలని బిఎంఎస్ భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రెసిడెంట్ అప్పాని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే 8వ గని ఆవరణలో మంగళవారం కార్మికులను కలిసిన బ్రాంచీ వైస్ ప్రెసిడెంట్ అప్పాని శ్రీనివాస్ కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. భవిష్యత్‌లోఅధికారులతో బొగ్గు పరిశ్రమకు సంబంధించిన ఏ వేదికలోను కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన కూడదని జాతీయ కార్మిక సంఘాల నాయకులు నిర్ణయించటం జరిగిందని వెల్లడించారు. ఈనెల 14న బొగ్గు పరిశ్రమలో పనిచేస్తున్న జాతీయ కార్మిక సంఘాలైన బిఎంఎస్, ఏఐటియుసి, హెచ్ఎంఎస్, సిఐటియు, ఐఎన్‌టియుసి ఆలిండియా ప్రతినిధులతో అత్యవసర సమావేశం నిర్వహించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిఎంఎస్ బొగ్గు పరిశ్రమల ఇంచార్జీ కొత్తకాపు లక్ష్మారెడ్డి, ఏబికెఎంఎస్ వైస్ ప్రెసిడెంట్ మజ్రుల్‌హక్ అన్సారీ పాల్గొనగా 11వ వేతన ఒప్పందానికి వ్యతిరేకంగా కోలిండియా ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యులు తీసుకున్న



చర్యల వల్ల బొగ్గు పరిశ్రమల్లో తలెత్తిన పరిస్థితులపై సమావేశంలో చర్చించటం జరిగిందన్నారు. ఈ చర్యను ఐదు కార్మిక సంఘాల ప్రతినిధులు తీవ్రంగా ఖండించారని, ఆఫీసర్స్ అసోసియేషన్ ఈ చర్యతో బొగ్గు పరిశ్రమలో కార్మికులు, అధికారుల మధ్య ఏళ్లుగా కొనసాగుతున్న సత్సంబంధాలు దెబ్బతిన్నాయని అన్నారు. కోలిండియా మేనేజ్‌మెంట్ అధికారులు జీతభత్యాలు, సౌకర్యాలు, అలవెన్సులు 10 సంవత్సరాల లోపు పెంచినట్లయితే అన్ని కార్మిక సంఘాలు వ్యతిరేకించాలని నిర్ణయం తీసుకోవటం జరిగిందని వెల్లడించారు. ఈ క్రమంలో అక్టోబర్ 5,6,7 తేదీలలో మూడు రోజుల పాటు సమ్మె చేయాలని నిర్ణయించాయి. ఇందులో భాగంగా సెప్టెంబర్ 21, 22 తేదీలలో గనులు, డిపార్ట్‌మెంట్‌ల వద్ద, అక్టోబర్ 3న ఏరియా స్థాయిలో ఉమ్మడి ధర్నాలు చేపట్టాలని కార్మిక సంఘాలు నిర్ణయం తీసుకున్నాయన్నారు. రక్షణ చర్యలు మెరుగుపరచటం కోసం జాతీయ అంతర్జాతీయ ప్రమాణాలు సింగరేణి పరిశ్రమలో కొనసాగించాలని డిమాండ్ చేశారు. ప్రమాదాల నివారణకు నిర్మూలనకు రక్షణ చర్యలు పటిష్ఠం చేయుటకు త్రైపాక్షిక సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలను పాటించాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు మండ రమాకాంత్, వి సుజేందర్, ఎండి యూసుఫ్, బోయిన వెంకటస్వామి, కడారి శంకర్, ఒరం లక్ష్మణ్, ఈర్ల సదానందం, రేణుకుంట్ల మల్లేష్, మల్లారెడ్డి, నారాయణ, బిక్షపతి పాల్గొన్నారు.

## గల్లీ..గల్లీకో గణేషుడు.!

- కొలువుదీరిన గణపయ్య
- విశేష పూజలు చేస్తున్న భక్తులు
- నవరాత్రులు సాగనున్న వేడుకలు

భూపాలపల్లి రూరల్, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:



భక్తుల అత్యంత ప్రీతికరమైన పండుగ గణేష్ నవరాత్రి ఉత్సవాలు. చిన్నా పెద్దా అనే తారతమ్యం లేకుండా ఉత్సాహంగా వేడుకలు జరుపుకునే పండుగ వినాయక చవితి. జిల్లా కేంద్రంలో సోమవారం గణనాథుడు కొలువుదీరాడు. జిల్లా కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో గల్లీగల్లీనా.. వాడవాడన విఘ్నేశ్వరుడు వెలిశాడు. స్వామివారికి ఇష్టమైన పండ్లు, పూలు, పత్రులతో సమర్పించి భక్తులు అత్యంత భక్తి శ్రద్దలతో వినాయకుడి పూజలు మొదలుపెట్టారు. ఉదయం, సాయంత్రం వేళల్లో ఇంటిల్లిపాది చిన్నాపెద్దా అనే తారతమ్యం లేకుండా భక్తి పాటలతో, భజనలతో స్వామివారిని కొలుస్తున్నారు. నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవోపేతంగా జరుగనున్నాయి.

## న్యాయం జరిగేంత వరకు ఇక్కడే ఉంటా.!

- పెద్దకుంటపల్లిలో యువతి ప్రేమ పోరాటం

భూపాలపల్లి రూరల్, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:

భూపాలపల్లి మండలంలోని పెద్దకుంటపల్లి గ్రామంలో ఓ యువతి చేస్తున్న ప్రేమ పోరాటం కొనసాగుతోంది. తనకు న్యాయం జరిగేంత వరకు ప్రియుడు భూక్య జంపన్న ఇంటి ముందు నుంచి వెళ్లనని, చావనైనా చస్తానంటూ స్పష్టం చేసింది. ఎన్ని రోజులైన తనకు న్యాయం జరిగేంత వరకు ఉంటానని విలేకరుల ఎదుట కంటనీరు పెట్టింది. కాగా, జంపన్న కుటుంబ సభ్యులు ఇంకా ఎవరూ కూడా అందుబాటులోకి రాలేదు. ఇంటికి తాళం వేసి వెళ్లగా వారి ఇంటి ఎదుటే ఆ యువతి ఆందోళన చేస్తోంది. మహిళా సంఘాలతోపాటు పలువురు గ్రామంలోని మహిళలు ఆమెకు సంఘీభావం తెలిపారు.

## అక్టోబర్ 5న జరిగే ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మీ

భూపాలపల్లి రూరల్, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో అక్టోబరు 5న జరిగే ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మీ పిలుపునిచ్చారు. మంగళవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. దేశంలో అతిపెదద మహిళా సంఘంగా ఉంటూ మహిళల సమాన హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాలు దాటినా మహిళలపై హింస, అత్యాచారాలు, లైంగికదాడులు పెరుగుతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నలిగంటి రత్నమాల, భూపాలపల్లి జిల్లా కార్యదర్శి సంగం ప్రీతి, సొప్పదంటి స్వర్ణలత, ముక్కెర శ్రీలత, దాట్ల రజిత, ఉషారాణి, మంద కోమల, బంధు సుజాత, పులి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



## ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో

భూపాలపల్లిరూరల్, సెప్టెంబర్19, ప్రభాతవార్త



ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ బిల్లును పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద ధర్నా, రాస్తారోకో నిరాహారదీక్ష చేపట్టారు. ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు బట్టు విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించగా నాయకులు మారపాక లక్ష్మయ్య, గాజుల బిక్షపతి, మేకల రమేష్, దోర్నాల రాజేందర్, అంతడుపుల సురేష్, ఇంజపెల్లి ప్రవీణ్, రాజయ్య, కాల్వ రాజేందర్, చిలువేరు సంపత్, బట్టు శ్రీను, దోర్నాల భరత్, సిలివేరి పవన్, కుమార్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 5న చలో డిల్లీ కార్యక్రమంను జయప్రదం చేయాలి

భూపాలపల్లిరూరల్, సెప్టెంబర్19, ప్రభాతవార్త



అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో జరిగే అక్టోబర్ 5 చలో ఢిల్లీ కార్యక్రమంను మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి అన్నారు. పట్టణంలోని శ్రామిక భవనంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ దేశంలో అతిపెద్ద మహిళా సంఘంగా ఉంటూ మహిళల సమాన హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. అక్టోబర్ 5న డిల్లీలో దేశరాజధానిలో నిర్వహించే ర్యాలీలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నలిగంటి రత్నమాల, సంగం ప్రతీ, స్వర్ణలత, ముక్కెర శ్రీలత, దాట్ల రజిత, మంద కోమల, బందు సుజాత, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## సమ్మెను విజయవంతం చేయాలి

కోల్‌బెల్ట్, సెప్టెంబర్19, ప్రభాతవార్త



11వ వేజ్‌బోర్డు ఒప్పందంను వ్యతిరేకిస్తూ కోర్టుకు వెళ్లిన అధికారుల సంఘం తీరును వ్యతిరేకిస్తూ సింగరేణిలో చేపట్టిన మూడు రోజుల సమ్మెను విజయవంతం చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ కార్మికులను కోరారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5వ గని వద్ద కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బ్రాంచీ కార్యదర్శి మోటపలుకుల రమేష్ ఆధ్వర్యంలో గని మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ అధికారుల సంఘం వైఖరిని నిరసిస్తూ అక్టోబర్ 5,6,7 తేదీలలో చేపట్టిన సమ్మెలో కార్మికులు పాల్గొనాలని కోరారు. సింగరేణిలో ఎన్నికలు జరపాలని ఈనెల 22న షెడ్యూల్ విడుదల చేయాలని అక్టోబర్ 28న ఎన్నికలు జరపాలని యాజమాన్యంను డిమాండ్ చేయటం జరిగిందన్నారు. నాయకులు మాతంగి రాంచందర్, ఎండి ఆసీఫ్‌పాష, దోర్నాల తిరుపతి, గోవిందుల తిరుపతి, మల్లిఖార్జునరావు, నాగేంద్రబాబు, కుమారస్వామి, రాజేందర్, కొండపల్లి శ్రీనివాసరావు, సాంబయ్య, వీరన్న, శ్రీనివాస్, సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోరాట ఫలితమే మహిళా రిజర్వేషన్ బిల్లు

భూపాలపల్లి, సెప్టెంబర్19, ప్రభాతవార్త



కేంద్రం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లు భారత సమాఖ్య పోరాట ఫలితమే అని భారత మహిళా సమైఖ్య జిల్లా కార్యదర్శి కొరిమి సుగుణ అన్నారు. భారత పార్లమెంట్‌లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టిన సందర్భంగా మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఎన్ఎఫ్ఐడబ్ల్యూ ఆధ్వర్యంలో ప్రముఖ పార్లమెంట్ సభ్యురాలు గీతముఖర్జీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సుగుణ మాట్లాడుతూ 1996 సెప్టెంబర్ 12న పార్లమెంట్‌లో పెట్టిన బిల్లు కోసం మహిళ సమస్య గత 27 ఏళ్ల పాటు పోరాటం సాగిందని, నేడు 33 శాతం రిజర్వేషన్ బిల్లు సాధ్యమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో తిప్పాల వనిత, పొనగంటి లావణ్య, గోలి లావణ్య, చింతల సుజాత, రజిత, పద్మ, సరిత, స్వరూప, సంధ్య, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అధికారంలోకి వస్తే గ్యారెంటి పథకాలు

### -నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు భూక్య మురళీనాయక్



మహబూబాబాద్ టౌన్, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే కాంగ్రెస్ అధినేత్రి ప్రకటించిన ఆరు గ్యారెంటి పథకాలను అమలు చేస్తామని మహబూబాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్‌నాయకులు భూక్య మురళీనాయక్ అన్నారు. సోమవారం పట్టణంలోని స్థానిక జ్యోతిరావుపూలే విగ్రహం ఎదుట గ్యారెంటి కార్డులను ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ గ్యారెంటి కార్డును నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి, ప్రతి గడపకు అందేవిధంగా కృషిచేయాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు దిశానిర్ధేశం చేశారు. అధికారంలోకి వచ్చిన 100రోజులల్లో మొదటి క్యాబినెట్‌లో అమలు చేస్తామన్నారు. మహాలక్ష్మి పథకంలో మహిళలకు ప్రతి నెల రూ. 2500, గ్యాస్ సిలిండర్‌ను రూ. 500లకే, తెలంగాణ రాష్ట్రం మొత్తం మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తామన్నారు. రైతుభరోసా పథకంలో భాగంగా ప్రతి ఏటా రైతులు, కౌలు రైతులకు రూ. 15వేల సాయం, వ్యవసాయ కూలీలకు రూ. 12వేలు, వరిపంటకు బోనస్‌గా రూ. 500 చెల్లిస్తామన్నారు. గృహజ్యోతి పథకంలో ప్రతి కుటుంబానికి 200యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా ఇల్లు లేని వారికి ఇంటిస్థలంతో పాటు రూ. 5లక్షల సాయం అందిస్తామన్నారు. యువవికాసం పథకంలో భాగంగా విద్యార్థులకు రూ. 5లక్షల విద్యాభరోసా కార్డులు, ప్రతి మండలాల్లో తెలంగాణ ఇంటర్నేషన్ స్కూల్స్ ఏర్పాటు చేస్తామన్నారు. చేయూత పథకంలో భాగంగా రూ. 4వేల నెలవారి పెన్షన్, రూ. 10లక్షల రాజీవ్ ఆరోగ్య భీమా, రైతులకు ఒకే దఫాలో రూ. 2లక్షల రుణమాఫి చేస్తామన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గ ప్రజలు, రైతులందరు గమనించి రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీకి అండగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చుక్కల ఉదయ్‌చందర్, బెల్లంకొండ శ్రీనివాస్, సురేష్, నరేష్, చారి, భూక్య సునిల్ వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### -ముస్లిం మతపెద్దల ప్రార్ధనలతోనైనా సిఎంకు కనువిప్పు కలుగాలి



మహబూబాబాద్, సెప్టెంబర్19, ప్రభాతవార్త

గత 19రోజులుగా సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులు చేస్తున్న సమ్మెలో భాగంగా మంగళవారం స్థానిక జామా మసీదు, మహబూబియా మజీదులో ముస్లిం మతపెద్దల సమక్షంలో ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షుడు మహంకాళి వీరన్న మాట్లాడుతూ.. సమగ్ర శిక్ష ఉద్యోగులను అన్ని శాఖల మాదిరిగా రెగ్యులర్ చేయాలని కోరారు. మతపెద్ద హమీద్ ఖాజా ఇమ్రాన్ సిఎం కేసిఆర్ మనస్సు మార్చి సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేసే విధంగా చూడాలని అల్లాను కోరినట్లు తెలిపారు. అదేవిధంగా కనీస వేతనాన్ని అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఎన్నికల ముందు ఏ ఒక్క కాంట్రాక్ట్ ఉద్యోగాలు వినపడోద్దని చెప్పిన ముఖ్యమంత్రి ఈ రోజు మాట తప్పడం బాధాకరం అన్నారు. ఎండల్లో సమ్మె నిర్వహిస్తుంటే కనీసం చర్చలకు కూడా పిలువకుండా కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. సమస్యలను పరిష్కరించకుంటే రాబోయే రోజుల్లో సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రవి, స్వరూప, సరోజ, ఖాధర్, సుధాకర్, బిక్షపతి, సంపత్, రవి, ఉదయ్, నవీన్, వివిధ మండలాల సంఘం నాయకులు పాల్గొన్నారు.

# గ్రామాలలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు

### -మండపాలలో కొలువుదీరిన గణనాదుడు
### -ఉత్సవాల్లో యువత పాత్ర కీలకం

మహబూబాబాద్ రూరల్, , ప్రభాతవార్త

జిల్లాలోని అన్ని గ్రామాల్లో గణేష నవరాత్రి ఉత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. డప్పుచప్పుళ్ల మద్య, యువత నృత్యాల నడుమ గణనాదుడు మండపాల్లో కొలువుదీరాడు. కుటుంబాల వారిగా గణనాదుల వద్ద ప్రత్యేక పూజలను నిర్వహించారు. పూజారులు ఈ ప్రాంత ప్రజలు అందరు బాగుండాలనే ఉద్దేశ్యంతో వినాయకునికి పూజలు నిర్వహించారు. సాయంకాలం ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు తీర్ధప్రసాదాలు అందజేశారు. మండలంలోని వి.ఎస్ లక్ష్మిపురం గ్రామంలో ఏర్పాటు చేసిన విగ్రహం ఎదుట గ్రామ సర్పంచ్ పర్కాల వెంకన్న ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం విగ్రహాల వద్ద వివిధ నాటికలు, భక్తి కథలు తదితర కార్యక్రమాలను టివిల ద్వారా ప్రజలు తిలకించే విధంగా ఏర్పాట్లు చేశారు.



# ఆరు గ్యారెంటి పథకాలతో ప్రజల్లో కాంగ్రెస్‌కు పూర్వ వైభవం

### రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే
### -ధీమా వ్యక్తం చేస్తున్న నియోజకవర్గ నాయకులు మురళీనాయక్



మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్19, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు డాక్టర్ భూక్య మురళీనాయక్ ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం మండలంలోని బోడగుట్టతండా, లక్ష్మాతండా గ్రామాల్లో ఆయన పర్యటించి మొన్న జరిగిన హైద్రాబాద్‌లోని తుక్కుగూడ కాంగ్రెస్ పార్టీ సభలో సోనియాగాంధీ ప్రకటించిన గ్యారెంటి పథకాల కార్డులను ఇంటింటికి వెళ్లి ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని సోనియమ్మ తన జన్మదిన వేడుకగా 2014లో తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చి మాట నిలబెట్టుకున్న ఘనత సోనియాగాంధీకే దక్కిందని ఆయన అన్నారు. అదేవిధంగా ఆరు గ్యారెంటి పథకాలను ప్రవేశపెట్టడమే కాకుండా ప్రభుత్వ ఏర్పాటు అనంతరం అమలు చేస్తారనే ధీమా రాష్ట్ర ప్రజలలో కూడా వచ్చిందని తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతి నెల రూ. 2500, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, గ్యాస్ సిలిండర్‌ను రూ. 500కే అందజేస్తామన్నారు. రైతుభరోసా పథకంలో భాగంగా ప్రతి ఏటా రైతులకు, కౌలురైతులకు రూ. 15వేలు, వ్యవసాయ కూలీలకు రూ. 12వేలు, వరిపంటకు రూ. 500బోనస్ కల్పిస్తామన్నారు. గృహజ్యోతి పథకంలో భాగంగా ప్రతి కుటుంబానికి 200యూనిట్ల ఉచిత్ విద్యుత్ అందించనున్నట్లు పెర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకంలో భాగంగా ఇల్లులేని వారికి ఇంటి స్థలంతోపాటు రూ. 5లక్షల సాయం, ఉద్యమకారులకు 250చదరపు గజాల ఇంటి స్థలాన్ని కేటాయిస్తామన్నారు. యువవికాసం పథకంలో భాగంగా విద్యార్థులకు రూ. 5లక్షల విద్యాభరోసా కార్డులు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నెషనల్ స్కూల్స్, చేయూత పథకంలో భాగంగా రూ. 4వేల నెలవారి పెన్షన్, రూ. 10లక్షల రాజీవ్ ఆరోగ్య భీమా కల్పించనున్నట్లు మురళీనాయక్ తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటే ఇవన్ని సాద్యమవుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు మిట్టకంటి రాంరెడ్డి, ఎంపిటిసి రాంచందర్, సోమ్లతండా సర్పంచ్ బాలాజీనాయక్, పర్వతగిరి ఉపసర్పంచ్ చల్ల వెంకన్న, సోమ్లతండా ఉపసర్పంచ్ సుజాతఅమర్‌సింగ్, గడ్డం మురళి, మందుల మానసశ్రీనివాస్, ప్రమీల నాగయ్య, శ్రీరామ్, విష్ణు, రవి, భద్రు, తేజ, రాజేష్, బాలాజీ, అశోక్, వెంకన్న, నవీన్, కుమార్, మధు తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## వైద్య,ఆరోగ్యశాఖ పోస్టులను ప్రొవిజన్ లిస్టులో పొందుపరిచాం

మహబూబాబాద్, సెప్టెంబర్19, ప్రభాతవార్త

మహబూబాబాద్ జిల్లా వైద్యఆరోగ్యశాఖలో వివిధ పోస్టులకు వచ్చిన ధరఖాస్తులను స్కృటిని చేసి వెబ్‌సైట్‌లో ప్రొవిజన్ లిస్ట్ పొందపరచడం జరిగిందని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎ.అంబరీష మంగళవారం పెర్కొన్నారు. వైద్యఆరోగ్యశాఖలో ల్యాబ్ టెక్నిషియన్, ఎర్లీ ఇంటర్ వెన్షన్ స్పెషల్ ఎడ్యూకేషన్, పిడియాట్రిక్, సైకాలజిస్టులకు సంబందించిన వివరాలను ఫైనల్‌లిస్టులో పొందుపరుచడం జరిగిందన్నారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 20నుండి 22వరకు వైద్యఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో సమర్పించగలరని తెలిపారు.

## అంగన్వాడీల సమస్యను వెంటనే పరిష్కరించాలి



మహబూబాబాద్ నెహ్రూసెంటర్, సెప్టెంబర్19, ప్రభాతవార్త

గత తొమ్మిదిరోజులుగా సమ్మెలో పాల్గొన్న అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి రేషపల్లి నవీన్‌లు డిమాండ్ చేశారు. మంగళవారం అంగన్వాడీ టీచర్‌లతో కలసి తహశీల్దారు కార్యాలయం ఎదుట రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమ్మె చేస్తున్న అంగన్వాడీ టీచర్‌లపై ఐసిడిఎస్ అధికారులు తీవ్రమైన ఒత్తిడి, వేదింపులకు పాల్పడుతున్నారన్నారు. అంగన్వాడీ సెంటర్‌ల తాళాలు పగులగొట్టి దొంగల్లాగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. అంగన్వాడీ టీచర్‌లను రెగ్యులర్‌చేసి వారికి కనీస వేతనాన్ని అమలు చేయాలన్నారు. కొంతమంది నేడు జరుగుతున్న సమ్మెను విచ్చినం చేయడానికి ప్రభుత్వ అండదండలతో టీచర్‌లను, హెల్పర్‌లను బెదిరించడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుమ్మరికుంట్ల నాగన్న, నర్రా శ్రావణ్, వెలుగు శ్రావణ్, విష్ణు, జెఎసి నాయకురాళ్లు స్నేహబిందు, ఎల్లారీశ్వరి, శివకుమారి, సౌమ్య, మరియా, ఆండాలు, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీని కలసిన జర్నలిస్టు సంఘం నాయకులు



మహబూబాబాద్, సెప్టెంబర్19, ప్రభాతవార్త

ఇటీవల జిల్లా నూతన ఎస్పిగా పదవి బాధ్యతలు స్వీకరించిన ఎస్పి చంద్రమోహన్‌ను టియుడబ్ల్యుజె(హెచ్-143) మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దినేని గుట్టయ్య ఆధ్వర్యంలో మంగళవారం యూనియన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వీరగాని బిక్షమయ్య, రాధాకృష్ణ, శ్రీనివాస్‌గౌడ్, గౌస్‌పాషా, సత్యం, విష్ణు, వెంకన్న, చక్రధర్, యాకుబ్, సీతారాములు, శ్రీధర్, కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

## 25న తొర్రూరులో మెగా జాబ్ మేళ

మరిపెడ, సెప్టెంబర్19,ప్రభాతవార్త

తొర్రూరులోని రామ ఉపేందర్ గార్డెన్‌లో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఈజిఎంఎం ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళ నిర్వహిస్తున్నట్లు మరిపెడ ఎంపిఎం రాములు మంగళవారం పెర్కొన్నారు. 18-35సంవత్సరాల వయసు మద్య ఉన్న వారు ఉత్సాహవంతులైన నిరుద్యోగులు ఉదయం 10గంటలకు జాబ్‌మేళాలో పాల్గొనాలని తెలిపారు. ఇందులో 80ప్రముఖ కంపెనీలు పాల్గొంటున్నాయని తెలిపారు. ఇందుకు కావాల్సిన విద్యా అర్హతలు పదో తరగతి నుండి పిజి వరకు, ఐటిఐ, డిప్లమా, బిటెక్, ఎంటెక్, ఎంబిఏ, ఎంసిఏ, ఏఎన్ఎం, బిఎస్సి నర్సింగ్, బిఫామ్, ఎంఫామ్ విద్యార్హతలు ఉన్నవారు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# ఆరు గ్యారంటీ పథకాలతో కాంగ్రెస్ ముందుకు

## కాంగ్రెస్ పథకాలకు ప్రజలు దగ్గరౌతున్నారు

### రాష్ట్రంలో అధికారంలోకి కాంగ్రెస్



నెల్లికుదురు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

తెలంగాణ విమోచన దినోత్సవాన..ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ...అత్యంత కీలక ఎన్నికల ముందట రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడలో ఆదివారం తలపెట్టిన విజయభేరి బహిరంగ సభలో కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ ప్రసంగం ప్రాముఖ్యత సంతరించుకుందని,తెలంగాణలో అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకోసం ప్రజా ఆమోదమైన,సబ్బండ వర్గాల ప్రజలు మెచ్చె ఆరు గ్యారంటీ పథకాలను తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియమ్మ ప్రకటించడంతో సిక్సు గ్యారంటీ పథకాలతో తెలంగాణలో అధికారంలోకి రావడానికి 'కాంగ్రెస్ పార్టీ' సిక్సు కొట్టిందని మాజీ కేంద్రమంత్రి బలరాం నాయక్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో స్థానిక మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లు,మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్‌గౌడ్,మాజీ మండల అధ్యక్షులు బైరు అశోక్‌గౌడ్‌తోపాటు పలువురు పార్టీ శ్రేణులతో కలిసి విజయభేరి సభలో సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను సంబందించిన గోడపత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...1) దారిద్రరేఖకు దిగువన ఉన్న మహిళలు మహాలక్ష్మి పేరుతో ప్రతినెల రూ.25వందలు,రూ.5వందలకు గ్యాస్ సిలిండర్, అర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం (2) రైతు భరోసా పేరుతో సంవత్సరానికి రైతులు ,కౌలు రైతులకు రూ.15వేలు,వ్యవసాయ కూలీలకు రూ.12వేలు,వరిపంటకు రూ. 5వందలు బోనస్ (3) గృహాజ్యోతి పథకంతో ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇవ్వడం (4) ఇందిరమ్మ ఇండ్లపేరుతో రూ.5లక్షలు (5) యువ వికాసం పేరుతో విద్యార్థులకు రూ.5లక్షల భరోసా (6) పెన్షన్ రూ.4వేలు అందచేత వంటి ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని,రావడంతోనే రాష్ట్రంలో అమలు చేస్తుందన్నారు.ఈ సిక్సు గ్యారంటీలను తండా,గ్రామం,పట్టణాల్లోని వాడవాడల ప్రజలకు వివరించడానికి కార్యకర్తలు నడంబిగించాలని,ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి,కాంగ్రెస్ పార్టీకి అండగా నిలువాలన్నారు.అనంతరం మండల కేంద్రంలో అంగన్‌వాడీలు చేస్తున్న నిరవదిక సమ్మెకు సంఘీభావం ప్రకటించారు.ఈ కార్యక్రమంలో నాయకులు మండల అధికార ప్రతినిధి మౌనేందర్,గోవర్ధన్,రత్నపురం యాకయ్య,మట్ట వెంకట్‌రెడ్డి,వరిపెల్లి పూర్ణచందర్, కిషన్‌నాయక్, మంద రమేష్, గుగులోతు వీరన్న, గడ్డం అరుణ్, జనార్ధన్,నరేష్,మల్లేష్,అజ్జులతోపాటు పలువురు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## కుటుంబానికి అండగా బాల్య మిత్రులు

### రూ.50వేలు మృతుని కూతురుపై డిపాజిట్

ఇనుగుర్తి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త



మండలంలోని జడ్పిఎచ్ఎస్ పాఠశాలలో 2000..2001వ విద్యాసంవత్సరం 10వ తరగతి బ్యాచ్‌కి చెందిన సంగెం శ్యాం ఇటీవల అకాల మృతిచెందటంతో,మేము ఉన్నామంటూ తోటి బాల్య మిత్రుని కుటుంబానికి ఆదుకోవడానికి ముందుకొచ్చిన సదరు బ్యాచ్ విద్యార్థులు రూ.50వేలను పోస్టాఫీసులో మృతుని కుమార్తె వైష్ణవి పేరుతో డిపాజిట్ చేసిన ప్రతులను కుటుంబానికి అందచేశారు.ఈ కార్యక్రమంలో బాల్య మిత్రులు శ్రీరామ్,చందర్,కవిత,అశోక్, కుమారస్వామి,ఆవుల యాకన్న,రాజు,సలీం,వీరన్న, యాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామశాఖ అధ్యక్షునిగా ఏకగ్రీవ ఎన్నిక

పెద్దవంగర, సెప్టెంబర్19, ప్రభాతవార్త



మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామంలో మండలపార్టీ అధ్యక్షుడు రంగు మురళి, ప్రధాన కార్యదర్శి ఒరుగంటి సతీష్, యూత్‌నాయకులు తన్నీరు వేణు ఆధ్వర్యంలో నూతనంగా వడ్డెకొత్తపల్లి గ్రామ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులుగా దంతాలపల్లి ఉపేందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షునిగా బొల్లు వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా భాషబోయిన యాకయ్య, కోశాధికారిగా జాటోతు చందర్, తుర్క భాస్కర్, కార్యవర్గ సభ్యులుగా సోమనర్సయ్య, ఎల్లయ్య, వెంకటసోములు, లచ్చిరాం, రమేష్, బిసి సెల్ గ్రామ అధ్యక్షునిగా ముత్తినేని సోమేశ్వర్, ఎస్టి సెల్ గ్రామ అధ్యక్షునిగా చందర్, మైనార్టీ సెల్ అధ్యక్షునిగా రంజాన్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటనర్సు, శ్రీను, క్రిస్టాఫర్, మైసయ్య, లక్ష్మయ్య, బాలాజీ, సోమ్లనాయక్, సోమయ్య, లక్ష్మయ్య, ప్రశాంత్, సతీష్, శ్రీకాంత్, చింటూ, రమేష్, మహేందర్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో కొలువుధీరిన గణనాధులు

### -మండల వ్యాప్తంగా సుమారు 40గణపతుల ఏర్పాటు

గణపురం, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త



మండలంలోని ప్రతి గ్రామంలోని గల్లిగల్లిన గణనాథుల ఏర్పాటు ఆటపాటలతో గల్లిగల్లిన గణనాథుల ఏర్పాటు ఆటపాటలతో పండుగ వాతావరణం నెలకొంది. గ్రామాల లోని యువకులు, పెద్దలు, కమిటీ సభ్యులు గణపతి విగ్రహాలను వాడల్లో ఏర్పడి కోలాటాలు, చప్పుల మధ్య గణపతులను మండపాలకు తీసుకువచ్చారు. గణపతులకు తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. అదేవిధంగా ఇప్పటికే పలు గణపతి మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండల వ్యాప్తంగా సుమారు 70విగ్రహాలను ఏర్పాటు చేశారని. మండపాలవద్ద కమిటీ సభ్యులు ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా జాగ్రత్తలు పాటించాలని పోలీసులు తెలిపారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

### -జడ్పీ సిఇఓ విజయలక్ష్మీ

చిట్యాల, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త



పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం అలవడుతుందని జడ్పీ సిఇఓ, మండల స్పెషల్ ఆఫీసర్ విజయలక్ష్మి అన్నారు. స్వచ్ఛత ఈసేవ కార్యక్రమంలో భాగంగా మండలకేంద్రంలోని సాంఘీక సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల, కళశాల, కస్తూరిభా గాంధీ పాఠశాల విద్యార్థినీలచే అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతులను అందజేశారు. కస్తూరిభా గాంధీ విద్యార్థినీలచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ రామయ్య, ఎంపిఓ రామకృష్ణ, సర్పంచ్ పూర్ణచందర్ రావు, పంచాయతీ కార్యదర్శి రవికుమార్, పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన జడ్పీటీసీ పులి తిరుపతి రెడ్డి

చిట్యాల, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త



మండలం లోని గిద్దెముత్తారం గ్రామానికి చెందిన సిద్ధపల్లి సతీష్ అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి కుటుంబాన్ని టేకుమట్ల జడ్పీటీసీ పులి తిరుపతి రెడ్డి పరామర్శించి ఓదార్చారు. అనంతరం నగదుతో పాటు క్వింటాల్ బియ్యంను అందజేశారు. సర్పంచ్ పోలవేన పోషాలు, ఎంపిటీసీ పప్పుల విజయలక్ష్మి-సంజీవయ్యలు రూ.2వేల చొప్పున వేర్వేరుగా అందజేశారు. పరామర్శలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కంచిక మహేష్, రాఘవపూర్ సర్పంచ్ మహిపాల్ రెడ్డి, నాయకులు కరకురి నారాయణ, మోరే సురేందర్ తదితరులు ఉన్నారు.

## ఊరు వాడ గణేష్ సంబురాలు

గూడురు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త



వినాయక చవితి సందర్భంగా మండలంలోని గ్రామాల్లో గణేష్ ఉత్సవాల ప్రారంభ సందడి నెలకొంది.మండల కేంద్రంతోపాటు మండలంలోని దాదాపు అన్ని గ్రామాల్లో గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేసుకుని సంబురాలను ప్రారంభించారు. గూడురులోని శివాలయం,లక్ష్మినర్సింహాస్వామి ఆలయాలతోపాటు పలు వీదులలో గణేష్ మండుపాలు ఏర్పాటు చేసి విగ్రహాలను ఏర్పాటుచేసుకుని ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. పోలీస్ సేషన్ కు అందిన వివరాల ప్రకారం మండలంలో మొత్తం 138 గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేసుకున్నట్లు తెలుస్తున్నది.తొమ్మిది రోజులపాటు ఉత్సవాలు నిర్వహించి ఆయా గ్రామాల పరిధిలోని చెరువులు,వాగుల్లో నిమజ్జన కార్యక్రమం పూర్తి చేయనున్నారు.గణేష్ ఉత్సవాల ప్రారంభంతో గ్రామాల్లో ఆధ్యాత్మిక సందడి నెలకొంది.

## అధ్యక్షునిగా సుధాకర్‌నే కొనసాగించాలి

తొర్రూరు రూరల్, సెప్టెంబర్19, ప్రభాతవార్త



తొర్రూరు మండల శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా చెవిటి సుధాకర్‌నే కొనసాగించాలని ఒబిసి మండల అధ్యక్షుడు దికొండ శ్రీనివాస్, మెరుగు మల్లేశం, అలువాల సోమయ్య, సమ్మయ్యలు డిమాండ్ చేశారు. మంగళవారం వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ నియోజకవర్గ నాయకురాలు ఝాన్సీ రెడ్డి సీనియర్లను విస్మరిస్తున్నారన్నారు. దీనివల్ల పార్టీకి తీరని అన్యాయం జరుగుతుందన్నారు. తమ సామాజిక వర్గానికే పెద్దపీట వేస్తూ ఒంటెద్దు పోకడను అవలంబిస్తుందన్నారు. పార్టీ ఓటమిని కోరుకునే వారిని నమ్మడం మానుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు నిధులివ్వండి



గంగారం, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త
ఏజెన్సీ ప్రాంతంలోని వెనకబడిన గంగారం మండల అభివృద్ధికి నిధులు కేటాయించి సహక రించాలని మండలానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మంత్రి సత్యవతి రాథోడ్‌కు విజ్ఞప్తి చేసారు. ఈమేరకు పార్టీ మండల అధ్యక్షుడు ఇర్ప సూరయ్య ఆధ్వర్యంలో పలువురు నాయ కులు మహబూబాబాద్‌లోని క్యాంపు కార్యా లయంలో మంత్రి సత్యవతిరాథోడ్‌ను కలిసి వినతిపత్రం అందజేసారు. మండలంలోని పలు గ్రామాల్లో రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని వాటి అభివృద్ధికి సహకరించాలని కోరారు. అన్ని గ్రామాల్లో అవసరాన్ని బట్టి సిసి రోడ్లు, బిటి రోడ్లు, కల్వర్టులకు, అదేవిధంగా కామారం గ్రామపంచాయతి భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేసారు. ఇందుకు సాను కూలంగా స్పందించిన మంత్రి మండల అభి వృద్ధికి తన వంతు సహకారమందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయ కులు ఈసం సమ్మయ్య, సర్పంచ్‌లు బాలకృష్ణ, ఈసం కాంతారావు, మండల నాయకులు కల్తి కమల పాల్గొన్నారు.

# అంగన్వాడీల సమ్మెకు బిఎస్‌పి మద్దతు

గూడూరు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త
తమకు కనీస వేతనాలు చెల్లించాలన్న డిమాండ్‌తో అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో గూ డూరులో నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె మంగళవారం నాటికి 9వ రోజుకు చేరుకుంది. కాగా బుధవారం బిఎస్‌పి పార్టీ ఆధ్వర్యంలో అంగన్వాడీల సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా బిఎస్‌పి జిల్లా ఇంచార్జి దార



ప్రసాదరావు మాట్లాడుతూ మాతా శిశు సంరక్షణ కొరకు ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాల ద్వారా నిరంతర సేవలందిస్తున్న అంగన్వాడీల సర్వీసులను రెగ్యులర్ చేయాలని, వారికి కనీస వేతనాలు కల్పించాలని డిమాండ్ చేసారు. అంగన్వాడీలు ప్రభుత్వం ముందుంచిన ప్రతి డిమాండ్ న్యాయమైనదేనన్నారు. అంగన్వాడీలపై ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు దిగకుండా వారి న్యాయమైన డిమాండ్లను సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రాజెక్టు అధ్యక్షురాలు తిరుప తమ్ముతో పాటు పలువురు అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుంటేనే కష్టాలు తీరుతాయి



గూడూరు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త
తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు ప్రత్యేక రా ష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్‌పార్టీని ఈ ఎన్నికల్లో గెలిపించుకుంటేనే అన్ని వర్గాల ప్రజల కష్టాలు తీరుతాయని మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాంనాయక్ అన్నారు. నాలుగు రోజుల క్రితం హైదరాబాద్ తుక్కుగూడలో నిర్వహించిన కాంగ్రెస్ విజయభేరి సభలో ఎఐసిసి నాయ కురాలు సోనియాగాంధీ ప్రకటించిన కాంగ్రెస్ గ్యారంటీ పథకాల గురించి ప్రజల్లోకి తీసుకువెళ్లే కార్యక్రమంలో భాగంగా గూడూరు కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇచ్చిన హామీలు నెరవేర్చేది కేవలం కాంగ్రెస్‌పార్టీ మాత్రమేనన్నారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన రాహుల్‌గాంధీ బహిరంగ సభల్లో ప్రకటించిన డిక్లరేషన్లతో పాటు తుక్కుగూడ విజయభేరి సభలో ప్రకటించిన గ్యారంటీ పథకాల డిక్లరేషన్‌ను కాంగ్రెస్‌పార్టీ అమలు చేసి తీరుతుందన్నారు. రాష్ట్రంలో కొనసాగుతున్న బిఆర్ఎస్ రాక్షస పాలనను అంతమొందించాలన్నారు. గ్యారంటీ పథకాలైన మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మఇళ్ళు, యువ వికాసం, చేయూత పథకాల గురించి ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేసే దిశగా పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎవరికి టికెట్ ఇచ్చినా గెలుపు కోసం కృషి చేయాలన్నారు. తనపై జరుగుతున్న ప్రచారాన్ని ఆయన త్రోసిపుచ్చారు. ఈ సందర్భంగా గ్యారంటీ పథకాల డిక్లరేషన్‌కు సంబంధించిన వాల్ పోస్టర్లు, కరపత్రాలను పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సమావేశంలో బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి, నూనావత్ రమేష్‌నాయక్, కార్యదర్శి బీరం శ్రీపాల్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చంటి స్వామి, రసూల్, బాలు పాల్గొన్నారు.

## ఆదివాసీ బిడ్డకు ఆర్థికసాయం

గూడూరు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త



మెడిసిన్‌లో సీటు సాధించిన మండలంలోని మచ్చర్ల గ్రామానికి చెందిన ఆదివాసీ బిడ్డ కొట్టెం కుసుమాంజలికి ఆదివాసీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో తమ వంతు సాయంగా రూ.40వేలు అందజేసారు. ఈమేరకు మచ్చర్లకు తరలివెళ్లిన ఉద్యోగ సంఘాల నాయకులు కుసుమాంజలిని అభినందించి శాలువాతో సన్మానించారు. పట్టుదలతో చదివి నీట్ ద్వారా మెడిసిన్ సీటు సంపాదించిన కుసుమాంజలికి తన చదువులు ముందుకు కొనసాగి ంచడానికి ఆమె పేదరికం అడ్డుగా నిలిచిందని, ప్రతి విద్యావంతుడు ఆమెకు తమవంతు సాయమందించాలని సంఘ నాయకులు కోరారు. ఎంబిబిఎస్‌తో పాటు పిజి కూడా పూర్తి చేసే విధంగా సహకరించేందుకు ముందుకు రావాలని విజ్ఞప్తి చేసారు. సంఘ అధ్యక్షుడు శ్రీనివాస్, కృష్ణమూర్తి, నాగయ్య, సమ్మయ్య, వెంకన్న, స్వామి, ప్రభాకర్, బాలయ్య, వీరస్వామి, భద్రయ్య, పాల్గొన్నారు.

## 21న వాహనాల వేలం

గూడూరు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త
గూడూరు ఎక్సైజ్ కార్యాలయంలో ఉన్న పాత వాహనాలను ఈనెల 21న బహిరంగ వేలం వేయనున్నట్లు ఎక్సైజ్ సిఐ భిక్షపతి తెలిపారు. వివిధ కేసుల్లో సీజ్ చేసిన ఈ వాహనాల్లో ఒక లారీ, రెండు అశోక్‌లేలాండ్ వ్యాన్లు, రెండు కార్లు, రెండు బొలెరో గూడ్స్ క్యారియర్ వాహనాలు, 2 ఆటోలతో పాటు కొన్ని ద్విచక్రవాహనాలను వేలం వేయ నున్నట్లు తెలిపారు. వేలంలో పాల్గొన దలచిన వారు గూడూరు ఎక్సైజ్ స్టేషన్‌లో, కేసముద్రం పోలీస్‌స్టేషన్‌లో ఉన్న వాహనాలను చూసుకోవాలని కోరారు. లారీకి రూ.2 లక్షలు, కార్లు, వ్యాన్లకు రూ.1 లక్ష, ద్విచక్ర వాహనాలకు రూ.20 వేల చొప్పున వేలంలో పాల్గొనే వారు ఇఎండిగా వేలం రోజు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు.

## కాంగ్రెస్ గ్రామ కమిటీల నియామకం

గూడూరు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త
మండలంలోని గోవిందాపురం, తీగలవేణి, పాటిమీదితండా, లక్ష్మీపురం గ్రామాలలో కాంగ్రెస్‌పార్టీ గ్రామ పార్టీ కార్యవర్గ నియామకం చేపట్టినట్లు పార్టీ మండల అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్ తెలిపారు. తీగలవేణి గ్రామ కమిటీ అధ్యక్షుడిగా దారావత్ హేమ్లానాయక్, ఉపాధ్యక్షుడిగా గద్దం బాబు, ప్రధాన కార్యదర్శిగా మూడు వీరన్న, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా గుగులోతు రవికుమార్‌లు ఎన్నిక కాగా గోవిందాపురం గ్రామ కమిటీ అధ్యక్షుడిగా బానోతు భగవాన్, ఉపాధ్యక్షుడిగా కట్రోజు వేణుగోపాలచారి, ప్రధాన కార్యదర్శిగా మూడు వీరన్న, లక్ష్మీపురం గ్రామ కమిటీ అధ్యక్షుడిగా వాంకుడోతు నవీన్, ఉపాధ్యక్షుడిగా బానోతు హరిలాల్, ప్రధాన కార్యదర్శిగా వాంకుడోతు కిషన్, యూత్ అధ్యక్షుడిగా అజ్మీర అజయ్, పాటిమీదితండా గ్రామ కమిటీ అధ్యక్షుడిగా బానోత వాగ్య, ఉపాధ్యక్షుడిగా బాదావత్ కాలియా, ప్రధాన కార్యదర్శిగా వాంకుడోతు నరసింహులు ఎన్నికైనట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు యాకుబ్‌పాషా, శ్రీపాల్‌రెడ్డి, వేం శ్రీనివాసరెడ్డి, వేం వాసుదేవారెడ్డి, చంటి స్వామి, యాదగిరి, మల్లేష్ పాల్గొన్నారు.




## గణేష్ మండపాలు సందర్శించిన మాజీ కేంద్రమంత్రి



కేసముద్రం, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త
కేసముద్రం పట్టణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆది దేవ వెల్ఫేర్ అసోసియేషన్, ఏకదంత ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను మాజీ కేంద్ర మంత్రి, కాంగ్రెస్ నాయకుడు పోరిక బలరాంనాయక్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా వినాయక మండపాల వద్ద స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బలరాంనాయక్ మాట్లాడుతూ గణనాధుని ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరు సుఖశాంతులతో ఉండాలని ఏకదంతుడిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బలరాంనాయక్‌ను ఆయా ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావుతో పాటు రావుల మురళి, పోలేపల్లి వెంకటరెడ్డి, బానోతు వెంకన్న, ఎండి తాజొద్దీన్, భద్య, రాంచందర్, నవాజ్, ప్రేమ్, అల్లం గణేష్, శంకర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్రశిక్షా ఉద్యోగులకు నిత్యావసరాల పంపిణీ

కేసముద్రం, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త
తమ సర్వీసులను రెగ్యులర్ చేయాలన్న డిమాండ్‌తో సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా కేసముద్రం మండలంలో కూడా సమ్మె కొనసాగిస్తున్న మండల సమగ్రశిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులకు పిఆర్‌టియు మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిత్యావసర సరుకులు అందజేసారు. ఈ సందర్భంగా నోడల్ హెచ్‌ఎం కొత్త జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు విద్యాశాఖలో అనేక సేవలు అందిస్తూ తక్కువ వేతనంపై పని చేస్తున్నారన్నారు. ప్రభుత్వం మానవతా దృక్పథంతో వారి డిమాండ్లను పరిశీలించి వాటిని అమలు చేయాలని అన్నారు. పిఆర్‌టియు మండల అధ్యక్షుడు బీరం జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ సమగ్రశిక్ష ఉద్యోగులను ప్రభుత్వం రెగ్యులరైజ్ చేసి సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా సమ్మెలో ఉన్న 14 మంది ఉద్యోగులకు రూ.21 వేల విలువ గల నిత్యావసరాలు అందజేసారు. పిఆర్‌టియు నాయకులు గోపాల శ్రీధర్, బానాల ప్రమీల పాల్గొన్నారు.

## ఆదివాసీలందరు పెద్దల పండుగ జరుపుకోవాలి

గూడూరు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త
మండలంలోని ప్రతి ఆదివాసీగూడెంలో ఆదివాసీ కుటుంబాలు ఈనెల 20న పెద్దల (కొత్తల) పండుగను సాంప్రదాయ బద్ధంగా జరుపుకోవాలని మండల ఆదివాసీ కుల పెద్దలు పిలుపునిచ్చారు. ఈమేరకు కులపెద్ద వాసం భద్రయ్య మాట్లాడుతూ ఆదివాసీ సంస్కృతి సాంప్రదాయం ప్రకారం ప్రతి ఏటా సెప్టెంబర్‌లో ఉత్తరకార్తె మొదటి పాదంలో ఆదివాసీలు పెద్దల పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నదన్నారు. పండుగ సందర్భంగా ఇలవేల్పులను కొలుచుకోవడం, కొత్త దంపతులు పెద్దలను కలిసినట్లుగా మరణించిన కుల పెద్దలు, తాతలు, ముత్తాతలు, తల్లిదండ్రులను స్మరించుకోవాలన్నారు. ఆదివాసీలకు సమ్మక్క, సారక్క పండుగ తర్వాత అతిపెద్ద రెండవ పండుగగా పెద్దల పండుగను జరుపుకుంటారన్నారు. ఆదివాసీ కుల పెద్దలు పొడుగు కృష్ణమూర్తి, చావల నాగయ్య, వీరయ్య, సమ్మయ్య, దారం స్వామి, వెంకన్న, పెనుక ప్రభాకర్, బత్తుల శ్రీనివాస్, కొట్టెం వీరస్వామి, యాప సంపత్, ఐలబోయిన సమ్మక్క, పూనెం సుగుణ పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు సహకరించాలి

## సంతోష్ వనంలో మొక్కలు నాటిన డైరెక్టర్

## హాజరైన సింగరేణి జీఎం, తదితర అధికారులు

**కోల్‌బెల్ట్, సెప్టెంబర్19, ప్రభాతవార్త**

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సింగరేణి సంస్థ డైరెక్టర్ ఎన్ బలరాం అన్నారు. భూపాలపల్లి ఏరియాలోని రామప్ప కాలనీలో ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు అధ్యక్షతన 505 మొక్కలను నాటి దానికి సంతోష్ వనంగా నామకరణం చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ బలరాం మాట్లాడుతూ సింగరేణిలో ఇప్పటి వరకు 16700 మొక్కలను స్వయంగా నాటడం జరిగిందని, సింగరేణి సంస్థ సీఎండీ ఎన్ శ్రీధర్ ఆదేశాల మేరకు పర్యావరణ పరిరక్షణ, వాతావరణ సమతుల్యత, జీవావరణ వ్యవస్థను సింగరేణిలో స్థాపించటంలో భాగంగా ఖాళీ ప్రదేశాలు, ఓబి డంపింగ్, రహదారుల వెంట మొక్కలు నాటామన్నారు. సీఎం కేసిఆర్ మానస పుత్రిక అయినటువంటి తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా అనేక మొక్కలను సింగరేణిలో నాటి హరిత సింగరేణిగా మార్చటం కోసం పనిచేస్తున్నామన్నారు. తెలంగాణకు హరితహారంలో భాగంగా 8 విడతల్లో సింగరేణి నందు 5600 హెక్టార్లలో ఐదు కోట్ల పై చిలుకు మొక్కలను నాటి పరిసర ప్రభావిత గ్రామాలకు మొక్కలను సరఫరా చేయటంతో పాటు చుట్టు పక్కల హరితవనాలను పెంపొందించటం కోసం మొక్కలను నాటామన్నారు. మొక్కలను పెంచటం కోసం ప్రత్యేకంగా అటవీ విభాగంను ఏర్పాటు చేసి అడవులను తలపించేలా మొక్కలను నాటడం జరిగిందని అన్నారు. అనంతరం ఏరియా జీఎం శ్రీనివాసరావుతో కలసి కేటికే ఓసీపీ 03 ఉపరితల గనిని సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఏజిఎం జోతి, అధికారులు ఎన్‌విరావు, రవికుమార్, రామక్రిష్ణారెడ్డి, జివిఎల్ ప్రసాద్, డాక్టర్ పద్మజ, అజ్మీర తుకారాం, కృష్ణప్రసాద్, గుండు రాజు, క్రాంతికుమార్, శ్యాంకుమార్, యూనియన్ నాయకులు బడితెల సమ్మయ్య, మోటపలుకుల రమేష్, పోతుల నర్సయ్య, జోగ బుచ్చయ్య, తొగిరి శ్రీనివాస్, యూసుఫ్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.





# నేరాల నియంత్రణ కోసమే కార్డన్‌సెర్చ్

## జిల్లా ఎస్పి చంద్రమోహన్

**మహబూబాబాద్, సెప్టెంబర్19, ప్రభాతవార్త**

ప్రజల భద్రత, నేరాల నియంత్రణ కోసమే కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు మహబూబాబాద్ జిల్లా ఎస్పి చంద్రమోహన్ అన్నారు. మంగళవారం ఎస్పి ఆదేశాల మేరకు డిఎస్పి తీర్థాల సత్యనారాయణ ఆధ్వర్యంలో పట్టణంలోని ఇందిరానగర్ కాలనీ, చుట్టూప్రక్కల ప్రాంతాల ఇళ్లలో పోలీసులు కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. ప్రతి ఇంటిని క్షున్నంగా తనిఖీ చేసి అనుమానాస్పద వ్యక్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సరైన ధృవపత్రాలు లేని 40ద్విచక్ర వాహనాలు, రూ.25వేల విలువైన మద్యం, రూ.3వేల విలువగల అల్యూమినియం, కాపర్‌వైర్‌ను స్వాదీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ.. అసాంఘిక కార్యకాలపాలపై, పాత నెరస్థుల కదలికలపై నిరంతరం నిఘాఉంటుందన్నారు. నేరాల నియంత్రణలో భాగంగా కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సైబర్ నేరగాళ్లపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, బ్యాంక్ ఖాతా వివరాల కోసం వచ్చే కాల్స్‌కు స్పందించవద్దన్నారు. బ్యాంకు లోను కంటే తక్కువ వడ్డికి లోను ఇస్తామని ఎవరైనా సంప్రదిస్తే వారిని అనుమానించాలన్నారు. ఎలాంటి అత్యవసర సమయంలోనైనా డయల్ 100కి లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ సిఐ సతీష్, రూరల్ సిఐ రమేష్, బయ్యారం సిఐ, ఎస్సైలు, యాభైనాలుగు మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# కేటగిరి-2 పీహెచ్‌డీ అడ్మిషన్ల ప్రక్రియ పారదర్శకమే..!

## సమావేశంలో డీన్స్ ఆఫ్ ఫ్యాకల్టీస్

**ఎడ్యుకేషన్ కేయూ, ప్రభాతవార్త :**

కేటగిరి-2 పీహెచ్‌డీ అడ్మిషన్ల ప్రక్రియ పారదర్శకంగానే జరిగిందని డీన్స్ ఆఫ్ ఫ్యాకల్టీస్ మంగళవారం ఒక ప్రకటనలో సంయుక్తంగా పేర్కొన్నారు. కేయూలో కారణాంతరాల వల్ల గత ఐదు సంవత్సరాలుగా అంటే 2017పీహెచ్‌డీ ప్రవేశాల తరువాత ఇప్పటివరకు తిరిగి ప్రవేశాలుజరగలేదని, దానివల్ల అనేకమంది పరిశోధక విద్యార్థులు వేరే విశ్వవిద్యాలయాల్లోకి, మరికొందరు విదేశాలకు వెళ్లిపరిశోధనలు చేస్తున్నారని, 22 మే, 2021న ఉపకులపతిగా బాధ్యతలు స్వీకరించిన ప్రొ.తాటికొండ రమేష్ వివిధ విభాగాలలో పీహెచ్‌డీ ప్రక్రియకు శ్రీకారం చుట్టే క్రమంలో వివిధ విభాగాల్లో తక్కువ పీహెచ్‌డీ సీట్లు ఉన్నాయని తెలిసింది. దానికి ప్రత్యామ్నాయాలను పరిశీలించి అర్హులైన, సుముఖత వ్యక్తపరిచిన విశ్రాంత ఆచార్యులకు, అర్హులైన డిగ్రీ కళాశాల అధ్యాపకులకు కూడా పరిశోధన పర్యవేక్షణకు అవకాశం ఇవ్వడం వల్ల కొంత పీహెచ్‌డీ సీట్ల సంఖ్య పెరిగింది. ముందుగా కేటగిరి-1 కింద జాతీయ పరిశోధన సంస్థల నుంచి అనగా సీఎస్ఐఆర్, ఐసీఎస్ఎస్ఆర్, యుజీసీ(నెట్, మైనార్టీ,ఎస్సీ,ఎస్టీ, ఓబీసీ దివ్యాంగులకు సంబంధించిన ఫెల్లోషిపులు), ఐసీహెచ్ఆర్, డీఎస్‌టి, డీబీటీ మొదలగు ప్రతిష్టాతనమక సంస్థల ద్వారా సెలెక్టు అయిన ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రవేశాలను ఇవ్వడం జరిగిందన్నారు. ఈ ప్రక్రియను జూన్ 2022లోనే పూర్తి చేశామని, అప్పుడుకూడా ఇప్పుడు వ్యతిరేకిస్తున్న కొంతమంది విద్యార్థిసంఘం నాయకులే పీహెచ్‌డీ ప్రవేశాల ప్రక్రియను తీవ్రంగా అడ్డుకునే ప్రయత్నం చేశారని అన్నారు. అయిన విశ్వవిద్యాలయం కేటగిరి-1 పీహెచ్‌డీ అడ్మిషన్ ప్రక్రియను దిగ్విజయంగా జరిపిందని, అనంతరం జరిగిన న్యాక్ అక్రిడేషన్‌లో కేటగిరి 1 పీహెచ్‌డీ ప్రవేశాలు యూనివర్సిటీ ఎ+ ర్యాంకింగ్‌కు దోహదపడిందన్నారు.

తరువాత కేటగిరి-2లో పీహెచ్‌డీ అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభించి ప్రవేశపరీక్షలు నిర్వహించారని, ఎలాంటి అనుమానాలకు, అపోహలకు తావివ్వకుండా పారదర్శకంగా ఉండాలనే సంకల్పంతో ఎంట్రెన్స్‌కు సంబంధించిన కీ కూడా వెబ్‌సైట్‌లో పొందుపరిచి దానికి సరైన జవాబులు సవరణలు స్వీకరించి వాటిని పరిగణలోనికి తీసుకోవడం కూడా జరిగిందన్నారు. ప్రవేశ పరీక్ష తరువాత ఫలితాలు వెల్లడించి కేయూ వెబ్‌సైట్‌లో ఓఎంఆర్ షీట్‌తో సహా పెట్టడం జరిగిందని, పీహెచ్‌డీ ప్రవేశాల ప్రక్రియలో పారదర్శకంగానూ, మెరిట్ ఆధారంగానూ రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను దృష్టిలో పెట్టుకుని పూర్తి పకడ్బందీగా ఇంటర్వ్యూలను నిర్వహించాలని వైస్‌ఛాన్స్‌లర్ సూచించారన్నారు. ఐతే పీహెచ్‌డీ కేటగిరి2 అడ్మిషన్లపై గత కొద్దిరోజులుగా కొంతమంది సీటు రాని విద్యార్థి నాయకులు లొల్లి చేయడం, అధికారులపై ఒత్తిడి తేవడం, దూషించడం, డీన్ పదవికి రాజీనామా చేయాలని ఫోన్‌ల ద్వారా అధికారులను భయభ్రాంతుకు గురిచేశారన్నారు. యూనివర్సిటీ ఆస్తులను ధ్వంసం చేశారని, విశ్వవిద్యాలయ ఖ్యాతిని, మెరిట్‌ను, సామాజిక న్యాయాన్ని, పారదర్శకతను కాపాడాల్సిన విద్యార్థి నాయకులే వారి స్వార్థ పూరిత మనస్తత్వంతో వ్యక్తిగత ప్రయోజనాలకు యూనివర్సిటీ పరువును బజారుకీడుస్తున్నారన్నారు. తద్వారా విశ్వవిద్యాలయ ప్రతిష్టను మసకబారుస్తున్నారని, ఈ అనాగరిక, అసత్యచేష్టలను ఫ్యాకల్టీ డీన్స్ తీవ్రంగా ముక్తకంఠంతో ఖండిస్తున్నట్లు తెలిపారు.

**- విద్యార్థి నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు..:**

కేయూలో పీహెచ్‌డీ అడ్మిషన్లలో అవకతవకలు జరిగినవన్ని ఆరోపిస్తూ వివిధ విద్యార్థిసంఘాల పేరున చేస్తున్న లొల్లిని గమనించినట్లయితే ఆయా విద్యార్థి సంఘాలలో పనిచేసునతన్న కొద్దిమంది నాయకులకు తక్కువ మార్కులు వచ్చాయని, కనీసం రూల్ ఆఫ్ రిజర్వేషన్‌లో కూడా ఈ విద్యార్థులు ఫిట్ కాలేదని, ఈ విధంగా సీట్ దొరకకపోవడంతో అధికారులపై ఒత్తిడి తెచ్చి ఎలాగైనా సీట్ సంపాదించాలని చూస్తున్నారని ఆరోపించారు.

ఈ మద్దతు ఇస్తున్న దురాశ వల్ల అమాయకమైన విద్యార్థులు బలవుతున్నారని, ఇలా ఆశపడేవారిలో కొందరు రిటైర్డు ప్రొఫెసర్లు, పార్ట్‌టైం అధ్యాపకులు, కాంట్రాక్టు అధ్యాపకులు, నాన్‌టీచింగ్ ఉద్యోగులు, ఇతర పాలకమండలి సభ్యులు ఉండడం దురదృష్టకరం. విశ్వవిద్యాలయంలోని విద్యా వాతావరణాన్ని దెబ్బతీస్తున్న వారికి మద్దతు ఇవ్వడం శోచనీయం అని, ఇది కేయూ ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నం మాత్రమేనన్నారు. పీహెచ్‌డీ ప్రక్రియ అంతా పారదర్శకంగా జరిగిందని, అయినా కూడా వివిధ సంఘాల నాయకులు చేస్తున్న లొల్లి వారికి మద్దతు ఇస్తున్న వారి చర్యలను తామంతా ఫ్యాకల్టీ డీన్స్ ఆచార్య బన్న ఐలయ్య(ఆర్ట్స్), ఆచార్య వై.పి.మల్లారెడ్డి(సైన్స్), ఆచార్య విజయలక్ష్మీ(లా), ఆచార్య ఎన్.రామనాథ కిషన్(ఎడ్యుకేషన్), ఆచర్య వై.నరసింహారెడ్డి(ఫార్మసీ), ఆచార్య పి.అమరవేణి(కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్), ఆచార్య టి.శ్రీనివాసులు (ఇంజనీరింగ్), ఆచార్య టి.మనోహర్(సోషల్‌సైన్స్)లు తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.

# ఈ-పాస్ మిషన్ ద్వారా మాత్రమే ఎరువులు విక్రయించాలి

## జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య





**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

వ్యవసాయ శాఖ అధికారులు నిరంతరం ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేయాలని, అలాగే ఈ-పాస్ మిషన్ ద్వారా మాత్రమే ఎరువులు విక్రయించాలని ఫర్టిలైజర్ షాపుల యజమానులకు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య జనగామ పట్టణంలోని మహాలక్ష్మి ఫర్టిలైజర్స్, ఆగ్రోస్ ఇండస్ట్రీస్ సర్వీస్ ఫర్టిలైజర్స్ షాపులను ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రతీ ఎరువుల బస్తాలను పీఓఎస్( పాయింట్ ఆఫ్‌సేల్) ఈ-పాస్ మిషన్ ద్వారా మాత్రమే ఎరువులను విక్రయించాలన్నారు.

ఈమిషన్‌లో ఉన్న బ్యాలెన్స్ వివరాల ప్రకారం షాపులో ఉండాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎరువులను విక్రయించాలని లేనిపక్షంలో సంబంధిత డీలర్స్ షాపు యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. జిల్లాలోని వ్యవసాయ శాఖ అధికారులు నిరంతరం ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేయాలని ఆదేశించారు. జిల్లాలో రైతులకు సరిపడా యూరియా ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ తనిఖీల్లో ఆయన వెంట జిల్లా వ్యవసాయశాఖ అధికారి వినోద్‌కుమార్, ఏడీఏ భినా తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు కలవల విద్యార్థులు



**కేసముద్రం రూరల్, సెప్టెంబర్19, ప్రభాతవార్త**

మహబూబాబాద్ జిల్లాస్థాయిలో ఎస్‌జిఎఫ్ఐ నిర్వహించిన రెజ్లింగ్ పోటీలలో జెడ్పిహెచ్ఎస్ కల్వల పాఠశాల నుండి వివిధ విభాగాలలో పది మంది విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు.

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గంటా సంజీవరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చీకటి వెంకట్రాంనర్సయ్య, వ్యాయామ ఉపాధ్యాయురాలు జ్యోతి, ఉపాధ్యాయ బృందం రోజారాణి, సమ్మిరెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, బిక్షపతి, ఏకాంబరం, రాజేంద్రచారి, బాలషోరెడ్డి, వెంకటేశ్వర్లు, రాము, లక్ష్మినారాయణ తదితరులు విద్యార్థులను అభినందించారు.